స్థాపితము 1946 రిజిష్టరు నెం. ఎ.92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 222 :: హైదరాబాద్, గురువారము 24 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101501

పశ్చిమ బెర్లిన్ సరిహద్దుల్లో మూడు పాశ్చాత్య రాజ్యాల సేనల కాపలా

బాన్, బెర్లిన్, ఆగస్టు 23: పశ్చిమ బెర్లిన్ సరిహద్దుల సమగ్రతను కాపాడేందుకు అమెరికా బ్రిటిష్, ఫ్రెంచి సైనికదళాలు సరిహద్దుల్లో నిలుపబడ్డాయి. పశ్చిమ బెర్లిన్లు కూడా అనుమతి పత్రాలు చూపాలనీ సరిహద్దుకు రెండువైపులా 110 గజాల దూరం లోపున ఎవ్వరూ ప్రవేశించరాదనీ తూర్పు జర్మనీ నిబంధించినందున యీ బఫర్ ప్రాంతములో కాపలాకు పాశ్చాత్య దళాలు నియోగింపబడ్డాయి.

త ప్పి పో యి నా డు

పేరు అంకుష్ మియ్యా ఎత్తు (5) అడుగులు వ. 18 సం॥ తలనిండ పుండు మరక, తలచిన్నది మరియు ముక్కుమీద చిన్న మరక యున్నది. మాట్లాడడు ఎడ్డిగా యుంటాడు. సామన్నల్పు యుంటాడు. మీసముగట్టు పర్పడుచున్నది. ఈతని చూచిన వారు క్రింద అడ్రసుకు తీసుకరాగలరు. తగిలిన ఖర్చులు మరియు (20) రూపాయల బహుమతి యివ్వగలము.

అడ్రస్:- అబ్దుల్ రహీం దఫేదార్

పిచ్చి ఆస్పత్రి, ఎరగడ్డ హైద్రాబాద్-ఆంధ్రప్రదేశ్.

హైద్రాబాదు మేయర్ గా శ్రీ రామ్మూర్తినాయుడు ఏకగ్రీవ ఎన్నిక

ఇండియాకు వాయుమండల చోదితాస్త్రాలు

రక్షణశాఖ తయారు చేస్తున్నట్లు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వెల్లడి

'పాకిస్తాన్ ఆయుధీకరణపై ఆందోళన అక్కరలేదు'

న్యూఢిల్లీ, ఆగస్టు 23

వాయుమండలంలో ప్రయోగించడానికి వీలయిన చోదితాస్త్రాల తయ్యారీలో భారత రక్షణశాఖ శాస్త్రజ్ఞులు విజయవంతమైన ప్రయోగాలు సాగిస్తున్నారని ఈవేళ రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటించి ఎట్టి అవాంతరాన్నయినా ఎదుర్కొడానికి భారతదేశం సంసిద్ధంగానే ఉందనీ పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయివలన ఆందోళన చెందనక్కరలేదనీ వివరించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయి పరిస్థితి వలన ఇండియా అప్రమత్తతతో ఉండడం జరుగుతుందనీ కాని ఆందోళనపడే అవసరంలేదనీ శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో విదేశాంగ విధానంపై చర్చకు జవాబిస్తూ అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం తనకు జరుగుతున్న ఆయుధాల సప్లయివల్ల పూర్తి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించే అవకాశమూ, ప్రమాదమూ ఉన్నదన్నదే ఆందోళనకు ఆధారమవుతున్నదన్నారు.

అన్ని సవరణల్ని తోసి పుచ్చి రాజ్యసభ విదేశాంగ విధానాన్ని ఆమోదించింది.

మధ్య ఐరోపాలోని ఓడర్-నీస్ రేఖను పశ్చిమ జర్మనీతో సహా అన్ని పక్షాలవారూ ఆమోదించ వలసిందేనని నెహ్రూ తిరిగి నేడన్నారు.

ఆఫ్రికాను గుర్తించి ప్రస్తావిస్తూ ఉత్తర రొడీషియాలో పోలీసుదళాలు ఆఫ్రికా గ్రామాల్ని ధ్వంసంచేసి ఆఫ్రికన్లను హతమారుస్తున్న పరిస్థితిపై ఉత్తర రొడీషియా నాయకుడు కౌండా తనకు పంపిన ఒక తంతిని ప్రధాని రాజ్య సభలో చదివారు. ఉత్తర రొడీషియాలో సమస్యను ఐక్యరాజ్య సమితిలోను బ్రిటిష్ ప్రధానితో చర్చల్లోను ప్రతిపాదించాల్సిందిగా కౌండా నెహ్రూకు యీతంతిద్వారా విజ్ఞప్తి చేశారు.

దాద్రా నగర హవేలీల బిల్లుకు రాజ్య సభ ఆమోదం

ఈవరకే లోకసభచే ఆమోదింపబడి ఉన్న దాద్రా నగర హవేలీల బిల్లును నేడు రాజ్య సభ కూడా ఆమోదించింది.

ప్రధానికి బదులు న్యాయ మంత్రి శ్రీ ఎ.కె. సేన్ బిల్లును ప్రతిపాదించారు. ప్రాచీనంగాఉన్న పరిష్కృత పంచాయత్ పద్ధతిని కొనసాగించడానికే ప్రభుత్వం ప్రయత్నించిందనీ అడ్మినిస్ట్రేటర్ యీ పంచాయత్ సలహాను పాటిస్తారనీ తాత్కాలిక ఏర్పాటుగా యీప్రాంతాల నుండి లోక సభకు ఒకర్ని నామినేట్ రాష్ట్రపతి నామినేట్ చేస్తారనీ ఆయన తెలిపారు.

భారతీయ ఫిలింలపై పాకిస్తాన్ నిషేధం

ఐదేళ్ళ వరకూ అవసరమని సిఫార్సు

కరాచీ, ఆగస్టు 23

కనీసం ఐదేళ్ళవరకైనా పాకిస్తాన్‌లోకి భారతీయ చలన చిత్రాల ప్రవేశాన్ని నిషేధించాలని పాకిస్తాన్ ప్రభుత్వము ఏర్పాటుచేసిన కమిటీసిఫార్సు చేసింది. ఈ కమిటీ 1960 మార్చిలో నియమింప బడింది. పాకిస్తాన్‌లో ఇంకా శైశవ దశలో ఉన్నఫిలిం పరిశ్రమ శ్రేయస్సుకు యీ చర్య అవసరమట.

ANDHRA MATRIC

Candidates intending to take the Matriculation Examination of the Andhra University in March 1962 are hereby advised to deposit their Exemption From Attendance Fees on or before 27-8-1961. The College will remain open for purposes of admission etc. on 25th, 26th and 27th inst. from 10-00 A. M. to 2-00 P.M.

PEOPLE'S TUTORIAL COLLEGE

Gunfoundry Road, Hyderabad.

యు. పి. మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

లక్నో, ఆగస్టు 23

ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ చంద్రభానుగుప్త మంత్రివర్గంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం రెండు రోజుల చర్చఅనంతరం నేడు యు.పి. శాసనసభలో ఓడింపబడింది. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 90 ఓట్లు, ప్రతికూలంగా 291 ఓట్లు వచ్చాయి.

ప్రాంతీయభాషా పత్రికలకు ప్రభుత్వ అడ్వర్‌టైజు మెంట్లు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

వివిధ ప్రాంతీయ భాషలలోని దినపత్రికలు, వారపత్రికలు, మాస పత్రికలకు ప్రభుత్వం, ప్రభుత్వ సహాయం పొందే సంస్థలూ ఇచ్చే అడ్వర్‌టైజుమెంట్లకు సంబంధించిన నిబంధనలను కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ రూపొందించినదనీ, సర్వసాధారణంగా అట్టి ప్రకటనలు ప్రాంతీయ భాషా పత్రికలకు యివ్వడంలేదనడం సరికాదనీ, ప్రాంతీయ భాషా పత్రికలకు ఎక్కువగా అవిఇవ్వడం ప్రభుత్వ విధానమనీ, 1955-56 లో 299 దేశ భాషా పత్రికలకుప్రభుత్వఅడ్వర్‌టైజుమెంట్లు యివ్వగా 1960-61లో 711 పత్రికలకు యివ్వడం జరిగినదనీకేంద్ర రేడియో సమాచార మంత్రి డాక్టర్ బి.వి. కేస్కర్ యివాళ లోకసభలో శ్రీ బి.సి. రాంజీ ప్రశ్నకు లిఖితంగా సమాధానం చెప్పారు.

పంజాబ్‌లో శాంతి భద్రతల ఏర్పాట్ల పెంపుదల

మాస్టర్ తారాసింగ్ నిరశన దీక్ష దృష్ట్యా

అమృతసర్, ఆగస్టు 23

మాస్టర్ తారాసింగ్ నిరశన దీక్ష దృష్ట్యా శాంతి భద్రతలకు భంగము కలుగకుండా ఉండేందుకయి తగు రక్షణ ఏర్పాట్లను పంజాబ్ ప్రభుత్వము చేసింది.

కీలక స్థానాలలోను ఇతరత్రాను పోలీసు బందోబస్తు పెంచబడింది. ఎట్టి అవాంతర పరిస్థితులయినా ఎదుర్కొనడానికి అదనముగా మోటారు శకటాలు, టాక్సీలు సిద్ధముగా ఉంచబడినవి. 14 వేల హోంగార్డులు అమృతసర్‌లో సిద్ధముగా ఉంచబడినారు. జిల్లాలలోగూడాశాంతిభద్రతల రక్షణకు గట్టి ఏర్పాట్లు చేయబడినవి.

మాస్టర్ తారాసింగ్ స్థితి

మాస్టర్ తారాసింగ్ నీరసముగా కాన్పిస్తున్నా ఆతని పరిస్థితి సంతృప్తికరముగానే ఉన్నదని ఆతన్ని పరీక్షించిన డాక్టర్లు తెలుపుతున్నారు. తారాసింగ్ నిరశనదీక్షబూని నేటికి తొమ్మిది రోజులు.

రామేశ్వరానందకు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రస్తుతము నిరశనదీక్షలో నున్న పంజాబ్ హిందీ రక్షా సమితి అధ్యక్షులు స్వామి రామేశ్వరానందకు ప్రధాని నెహ్రూ నుండి నేటి ఉదయము ఒక లేఖ అందింది. నెహ్రూ హిందీలో వ్రాసి పంపిన ఈ లేఖను ప్రత్యేక దూత తీసుకొని వచ్చి ఇచ్చారు. ఈ లేఖాంశాలేమీ వెల్లడి చేయబడలేదు. స్వామి రామేశ్వరానంద ప్రత్యుత్తరము ఈ సాయంత్రమే నెహ్రూకు అందివ్వబడ గలదు.

మాస్టర్ తారాసింగుకు ప్రతిగా నిరశనదీక్షనుపూనిన స్వామిరామేశ్వరానందనిన్న మరో రెండుపౌన్లు తగ్గారు. వీరు నిరశనదీక్ష ప్రారంభించినప్పటి నుండి తగ్గిన మొత్తంబరువు పదిపౌన్లు.

పాకిస్తాన్ - ఇరాన్ సరిహద్దులో దొరికిన శిలా చిత్రాలు

చీకటియుగంపై కాంతి ప్రసరణ

కరాచి, ఆగస్టు 23

(ఏ ఏ ఎన్ ఎస్) కమలాబాద్ - గజూ ప్రాంతంలో యిటీవల ఒక యిటలీ దేశపు భూగర్భశాస్త్రజ్ఞుడైన సినోర్ జి. దస్సూ రెండు శిలాచిత్రాలను కనుగొన్నారు. పాకిస్థాన్-యిరాన్ దేశాల సరిహద్దులో ఉన్న యీ కమలాబాద్ - గజూ ప్రాంతములోని యీశిలాచిత్రాలు చరిత్రకందని చీకటి యుగంలో జెలూచిస్థాన్, సింధు లోయలో ప్రజల జీవితముపై వెలుగును ప్రసరిస్తున్నవి.

డాక్టర్ దస్సూ యీ చిత్రాల్ని గురించి వర్ణిస్తూ పొడవైన తోకలు కలిగిన, గుర్రాలను గాడిదలను పోలిన జంతువుల చిత్రాలు వాటిపైన యెక్కి సవారు చేసే వ్యక్తుల చిత్రాలు కనిపించాయన్నారు. ఇటలీ దేశం నుండి వెలువడే ఆంగ్ల పత్రికలో వ్రాస్తూ డాక్టర్ దస్సూ ఆచిత్రాలలో వంకర గీతలు, అడవిమృగాల తలలు, వంకర కొమ్ములు మొదలయినవాటిఛాయ కనిపించాయని అన్నారు. పారేనిటి సదుపాయం ప్రజలక్కడ నివాస స్థలాలేర్పరచుకొనేందుకు దోహదమిచ్చియుండాలని యీప్రవీణుడు అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

వరదల పరిస్థితిపై లోకసభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

వివిధ రాష్ట్రాల్లోను రాజధానీ నగరము ఢిల్లీలోను అధికవర్షాలవల్ల నదుల పొంగువల్ల ఏర్పడిన వరదల పరిస్థితిపై వచ్చేవారంలో లోకసభలో చర్చ జరుగుతుంది.

డిప్యూటీ మేయర్ గా శ్రీ వెంకటేశం

సమితులుపరిషత్తులకువలెనే కార్పొరేషన్‌కుకూడా అధికారాయావకాశం కల్పించాలని ప్రభుత్వానికి కొత్త మేయర్ అభ్యర్థన

ఆక్టాయిపన్ను సమస్య మళ్ళీ స్థాయీసంఘానికి నివేదన

హైదరాబాద్, ఆగస్టు 23

హైదరాబాదు కార్పొరేషన్ మేయర్‌గా ఈ రాత్రి శ్రీ రామ్మూర్తినాయుడు(హైద్రాబాదు),డిప్యూటీ మేయర్‌గా శ్రీ ఎం. వెంకటేశం (సికింద్రాబాదు) ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కార్పొరేషన్ మేయర్ ఎన్నిక వార్తను తెలుసుకొనేందుకు బయటవేచిఉన్న జనం జయధ్వానాలతో నూతన మేయర్, డిప్యూటీ మేయర్లను అభినందించారు.

నూతన మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు తన తొలి ప్రసంగంలో జిల్లా సరిపత్తులు, సమితులకువలెనే కార్పొరేషన్లకు కూడా అధికార్థిక సౌష్ఠవం కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కార్పొరేషన్ హాలులో జరిగిన నేటి ప్రత్యేక సమావేశంలో మేయర్ ఎన్నిక వార్త తెలుసుకొనేందుకు బైటచాలమంది జనం దాదాపు రెండున్నర గంటలసేపు వేచి ఉన్నారు. జాగ్రత్తా చర్యగా కార్పొరేషన్ ఆవరణలో పోలీసు బందోబస్తు జరిగింది. వైదొలిగిన మేయర్ శ్రీ దుసాజ్ అధ్యక్షతన మేయర్ ఎన్నిక జరిగిన అనంతరం కార్యక్రమానికి నూతన మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు అధ్యక్షత వహించారు.

క్రొత్త మేయర్, డిప్యూటీ మేయర్లకు మేయరల్ గౌన్లను స్థానికసంస్థల మంత్రి శ్రీమందుముల నరసింగరావు తొడిగారు. ప్రతి యేడాది మేయర్ ఎన్నిక జరగాలాఅన్న ప్రశ్నకు జవాబిస్తూ ఆయన అనేక దేశాల్లో యిటువంటి పద్ధతి అమల్లో ఉందని చెప్పారు.

కార్పొరేషన్‌లోని స్వతంత్ర వర్గం నాయకుడు శ్రీ కె. లక్ష్మీనారాయణ పోటీనుండి ఉపసంహరించుకొనడంతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామ్మూర్తి నాయుడు యేకగ్రీవ ఎన్నిక సాధ్యపడింది.

మంత్రి శ్రీ నరసింగరావు తమ ప్రసంగంలో నగర ప్రథమ పౌరుని హోదాలో మేయర్‌కు విస్తృతాధికారాలుండవలసిందే నన్నారు. నగర సౌకర్యాల కల్పనకై కార్పొరేషన్ అధికాదాయానికి వీళ్ళు కల్పించుకోవాలని ఆయన కోరారు.

శ్రీ రామ్మూర్తి నాయుడు ప్రసంగం

నూతన మేయర్‌గాఎన్నికైన శ్రీ రామ్మూర్తినాయుడు ఎన్నో సౌకర్యాలు సమకూర్చాలన్న అభిప్రాయాలున్నప్పటికీ ఆర్థికపు కొరతవల్ల క్లిష్టతల్ని కార్పొరేటర్లు ఎదుర్కొవల నివస్తున్నదనీ జిల్లా పరిషత్తులకు, సమితులకు ప్రభుత్వం ఆర్థిక స్తోమత హెచ్చించే చర్యలు తీసుకున్నట్లే కార్పొరేషన్ పట్లకూడా తగు చర్యలు తీసుకొని సాయపడాలనీ కోరారు. లఘు పరిశ్రమల ఏర్పాటునకు వ్యక్తుల్ని, విశ్వసించరాని కొన్ని సంస్థల్ని ప్రభుత్వం ప్రోత్సహించే బదులు కార్పొరేషన్‌కే ఆప్రోత్సాహము కల్పించి నగరంలో దారిద్ర్యం నిరుద్యోగ నిర్మూలనకై కార్పొరేషన్ సంకల్పాన్ని బలపరచడం భావ్యమని శ్రీ రామ్మూర్తి నాయుడు సూచించారు. మురికి పేటల నిర్మూలనతో తగు కృషి జరిగేందుకుకార్పొరేషన్ గడువును ఐదేళ్ళకు పొడిగించాలన్నారు. ఆక్ట్రాయి నమూనా షెడ్యూలుకు వ్యాపారస్తుల ప్రాతికూల్యాన్ని పేర్కొని ఆయన యీ రకంగా కార్పొరేషన్ ఆదాయం పెరిగే సూచనలు కూడాకనిపించడం లేదని ప్రస్తావించారు.

ఆక్ట్రాయి వ్యవహారంపై ఉద్దేశాలు

నేడు కార్పొరేషన్ సమావేశంలో కొంతసేపు గందరగోళం కూడా జరిగి సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీ దుసాజ్ కార్పొరేటర్ శ్రీ కొండల్ రెడ్డి (రెజిమెంటల్ బజార్) కొందరు ప్రేక్షకులతో కలిసి సభాకార్యక్రమానికి భంగంకలిగిస్తున్నందున బయటికి వెళ్ళుమని కోరాల్సిరాగలదని హెచ్చరించవలసి వచ్చింది. స్థాయీసంఘంలోని నలుగురు సభ్యులు ఆక్ట్రాయి పన్ను వ్యవహారాన్ని పరిశీలించాలని ప్రత్యేక సమావేశాన్ని కోరగా నేడు జరిగిన కార్పొరేషన్ సమావేశంలో ఆక్ట్రాయిపన్ను అంశానికన్న మేయరు ఎన్నికకు ముందు ప్రాధాన్యము యివ్వడంతో కొంతవాగ్వాదం జరిగినది. చప్పట్లు కేకలు ప్రబలాయి. చట్టంప్రకారం తాను మూడురోజుల పాటు సమావేశాన్నిసస్పెండు చేయవలసి వస్తుందనిశ్రీ దుసాజ్ హెచ్చరించిన మీదటగందరగోళం తగ్గింది.

ఆక్ట్రాయి నమూనా షెడ్యూలుపై పదిదినాల్లో నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించి ఒత్తిడి తేవడంకూడా నేటి సమావేశంలో కొంత ఉద్రేకానికి కారణమైంది. కాంగ్రెసు సభ్యులు, మజ్లిస్ సభ్యుడు, మజ్లిస్‌నుండి విడిపోయిన వారూ వాగ్వాదాలకుదిగారు. చాలా చర్చ అనంతరం ఆక్ట్రాయి నమూనా షెడ్యూలు అమలు సమస్య తిరిగి స్థాయీసంఘ పరిశీలనకు నివేదించబడింది. అసలీ సమస్యను వదిలివేయాలని శ్రీ జగజీవన ప్రసాద్ (యు.సి.సి) తెచ్చిన తీర్మానం వీగిపోయింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు సంతకంతో కాంగ్రెసు కార్పొరేటర్లకు అందజేయబడిన ఆదేశంలో మేయరుగా శ్రీ రామ్మూర్తినాయుడును, డిప్యూటీ మేయర్‌గా శ్రీ ఎం. వెంకటేశంను ఎన్నుకొని అజెండా ఇతరాంశాల్ని వాయిదా వేయాల్సిందిగా తెలుపబడింది.

కావేరి వరదల వల్ల కల్గిన నష్టం

కోటి రూపాయల వరకు ఉంటుందని అంచనా

మద్రాసు, ఆగస్టు 23

ఈమధ్య వచ్చిన కావేరి వరదల వల్ల మద్రాసు రాష్ట్రములో కలిగిన నష్టం ఒకకోటి రూపాయలకు పైగా ఉంటుందని మద్రాసు శాసన సభలో ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు పబ్లిక్ వర్క్స్ మంత్రి పి. కక్కన్ తెలిపాడు.

రాజస్థాన్‌లో 4 బట్టలమిల్లులు

జైపూర్, ఆగస్టు 23(ఏ ఏ ఎన్ ఎస్)

ఇటీవల యిక్కడ కలుసుకొన్న రాష్ట్ర పారిశ్రామిక సలహావర్గము రాష్ట్రంలో నూతనముగా నాల్గుబట్టల మిల్లులను స్థాపింపవలెనని సిఫారస్ చేయగా దాని ప్రకారం నాలుగుబట్టల మిల్లుల్ని రాజస్థాన్‌లో నెలకొల్పనున్నారు.

ఇందిర-కెన్యాటా సమావేశం

నైరోబి, ఆగస్టు 23

తూర్పు ఆఫ్రికాను పక్షంరోజుల పాటు పర్యటించడానికి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చింది.

ఆమె గాటుండుకు వెళ్లి జోమో కెన్యాటాను కలిశారు నెహ్రూ కాన్కలను ఆమె అందజేయగా కెన్యాటా నెహ్రూ నిమిత్తం ఒక వానర చర్మవస్త్రం బహుమానంగా ఇచ్చాడు.

ఇందిరా గాంధి ద్వారా భారత ప్రభుత్వాహ్వానం పొందిఉన్న కెన్యాటా ఇండియా పర్యటనకు ఎప్పుడు వచ్చేదీ తెలియదు.

కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తాన్ కాల్పులు

సమితి పరిశీలకుని అక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ఈ మధ్య జమ్మూ సియాల్‌కోట్ సరిహద్దులో, పాకిస్తాన్ సరిహద్దు పోలీసులు కాల్పులు జరుపడముపై కాశ్మీర్‌లోని సమితి ప్రధాన సైనిక పర్యవేక్షకునికి భారత ప్రభుత్వము ఆక్షేపణ తెలిపిందని నేడు ప్రధాని నెహ్రూ లోకసభలో వెల్లడి చేశాడు. పాకిస్తానీలు భారత భూభాగాన్ని ఏమీ ఆక్రమించుకోలేదని తెలిపారు వీరు.

నెహ్రూ-ఫతేసింగ్ చర్చలు ప్రారంభం

ప్రధాని స్పష్టవైఖరి గమనించి బేషరతు ప్రాతిపదికపై అకాలీఅధ్యక్షుని ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ముందుగా నిర్ణయింపబడిన షరతులేమీ లేకుండానే ప్రధాని నెహ్రూతో చర్చలకు అంగీకరించి శిరోమణి అకాలీదళ ప్రస్తుతాధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ ప్రత్యేక ఐ.ఎ.ఎఫ్. డకోటా విమానంలో అమృతసర్ నుండి ఈసాయంత్రం ఢిల్లీకి వచ్చాడు.

ఈరాత్రి ఫతేసింగ్-నెహ్రూలు కలిసి 50నిముషాలు మాట్లాడుకున్నారు. ఫతేసింగ్ రాకకు పూర్వం పాటియాలా మహారాజా, పండిత మౌళిచంద్ర శర్మలు ప్రధానితో 20 నిమిషాలు చర్చించారు.

ప్రధాని ఇంట మొదలయిన యీ చర్చలు ప్రధాని వీలుప్రకారం రేపో లేదా ఎల్లుండో కొనసాగుతాయనీ సంతృప్తికర పరిష్కారం లభించనిదే తారాసింగ్ ప్రాయోపవేశ విరమణను తాము కోరడం జరగదనీ ఫతేసింగు విలేఖరులకు చెప్పాడు.

పంజాబ్ ప్రతిష్ఠంభన పరిష్కారానికై ప్రయత్నిస్తున్న పాటియాలా మహారాజా పాలం విమానాశ్రయములో ఫతేసింగ్‌కు స్వాగతమిచ్చారు.

పాటియాలా మహారాజాతో పాటు యీ వ్యవహారంలో కేంద్ర నాయకులతో మంతనాలు సాగిస్తున్న హిందూ నాయకులు పండిత మౌళిచంద్రశర్మ, సేఠ్ రాంనాథ్‌లు, పిక్కునాయకుడు సర్దార్ గురుదయాల్ సింగ్ ఢిల్లాన్‌లు నేటి ఉదయం ప్రత్యేక డకోటాలో అమృత్‌సర్‌కు వెళ్లి తారాసింగ్‌ను ఫతేసింగ్‌ను కలిసి ఫతేసింగ్‌తోపాటు తిరిగి ఢిల్లీ చేరుకున్నారు. అకాలీదళ సలహాదారు గుర్నాంసింగు కూడా ఢిల్లీకి ఫతేసింగ్ వెంట వచ్చాడు.

ఫతేసింగ్‌కు రాత్రి నెహ్రూపంపిన సందేశానికి జవాబు రాత్రి 1-30 కు నెహ్రూకు అందింది. దానికి జవాబుగా ఈఉదయం నెహ్రూ షరతులు ఏమయినా ఉండేట్లయితే చర్చల అవసరమే ఉండదని జవాబు పంపారు. గత అర్ధరాత్రి హోంమంత్రి లాల్ బహద్దర్ శాస్త్రితో కూడా చర్చలు జరిపి పాటియాలా మహారాజాకు సాయపడుతున్న తదితరులు ఈ ఉదయము అమృతసర్‌కు ప్రయాణమై వెళ్ళారు. ఢిల్లీనుండి వీరు రాకపూర్వమే ఫతేసింగ్ బేషరతుచర్చలకు ఢిల్లీ వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. తీరు రావడంతో రేపటికి ఉద్దేశించబడిన ప్రయాణాన్ని నేడేజరిపి ఢిల్లీ చేరాడు.

ఢిల్లీకివస్తే అరెస్టవుతానే భయం అక్కరలేదని నెహ్రూ యీ ఉదయం లేఖలో ఫతేసింగ్‌కు తెలుపడంతో అకాలీ కార్యవర్గం ఫతేసింగ్‌ను పంపడానికి నిర్ణయించింది. తన ప్రయాణ ఫలితంపై ఆశాభావాన్ని వెల్లడిస్తూనే ఫతేసింగ్ అమృతసర్ నుండి బయలుదేరాడు. ఫతేసింగ్ ప్రయాణ నిర్ణయానికి ముందు తారాసింగ్‌తోను అకాలీ కార్యవర్గంతోను 90 నిమిషాల తీవ్రచర్చలు జరిగాయి. నెహ్రూ ఫతేసింగ్‌లమధ్య నడిచిన లేఖల వేగం అకాలీల్ని కూడా ఆశ్చర్యపరిచాయి.

నేడులోకసభలో ప్రధానినెహ్రూ పంజాబీ సూబా విషయమై తనకూ అకాలీ నాయకులకూ మధ్య జరిగిన మొత్తం పత్ర వ్యవహారమంతా బహిరంగ పరిచారు. కొందరు సభ్యుల కోరికను ప్రస్తావించి సమయముంటే యీ అంశాన్ని సభవారు చర్చించినా ప్రభుత్వానికి అభ్యంతరం లేదని ప్రకటించారు.

స్త్రీ విద్యకు అధిక ప్రోత్సాహం

మూడోప్రణాళికలో 175 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రత్యేకగ్రాంటులు ఇవ్వడం ద్వారా స్త్రీ విద్యకు అత్యధిక ప్రోత్సాహం యివ్వడానికి ప్రభుత్వము చర్యలు తీసుకున్నదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె.యల్. శ్రీమాలి నేడురాజ్యసభలో డా॥ సీతాపరమానంద్ ప్రశ్నకు యిచ్చిన సమాధానములో తెలియజేశారు.

డాక్టర్ శ్రీమాలి తమ సమాధానములో యింకా యిలా చెప్పారు: "బాలికల విద్యావిస్తరణకు రాష్ట్రాల తృతీయ పంచవర్ష ప్రణాళికలలో ప్రత్యేక కార్యక్రమాలకు కేటాయించిన రు. 11 కోట్లతోసహా మొత్తము 175 కోట్లుకేటాయించబడింది. రాష్ట్ర పథకాలకు యిచ్చే గ్రాంటులమొత్తం. యింకా నిర్ణయించబడలేదు.

త్వతీయ ప్రణాళికలో కేంద్రప్రభుత్వ పథకాలకింద ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ ఉన్నత వయోజన విద్యా ప్రత్యేక కార్యక్రమాలకు 100 కోట్ల రూపాయలు కేటాయించాలని స్త్రీ విద్యా జాతీయమండలి మొదట్లో సిఫార్సు చేసింది. తర్వాత విద్యాప్రణాళిక మొత్తంమీదతగ్గింపుదృష్ట్యా ఈ ప్రత్యేక కార్యక్రమాలకు ఆ నిష్పత్తిలో తగ్గించాలని సంఘం కోరింది. ఆ కార్యక్రమాన్ని వివిధ స్థాయిలలోనూ చర్చించి తృతీయ ప్రణాళికలో అందుకుగాను 17 58 కోట్లుకేటాయించాలని తలపెట్టబడింది. తృతీయ ప్రణాళికలో ఈప్రత్యేకకార్యక్రమం రాష్ట్రాలు నిర్వహించవలసిన పథకాలలో చేర్చడం రాష్ట్రాలూ యూనియన్ ప్రాంతాలూ అందుకుగాను తమ ప్రణాళికలలో మొత్తం 11కోట్ల రూపాయలు చేర్చడం జరిగింది. తృతీయ ప్రణాళికలో విద్యాకార్యక్రమాలలో బాలికలవిద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. 6-11 సంవత్సరాల వయస్సుమధ్యగల పిల్లలకు విద్యా విస్తరణకు ఆర్థికభారం అడ్డురాకూడదు.

స్త్రీ విద్యా జాతీయ మండలి

స్త్రీ విద్యా జాతీయమండలి సిఫార్సు మేరకు స్త్రీ విద్య విషయంలో పూర్తికాలపు అధ్యక్షురాలిని, పూర్తికాలపు సలహాదారునీ నియమించడంలో జాప్యం ఎందుకు కలిగినదని కేంద్ర విద్యా మంత్రిని డాక్టర్ (శ్రీమతి) సీతాపరమానంద్ ప్రశ్నించగా ఆయన యీ క్రింది సమాధానము చెప్పారు. స్త్రీ విద్యా జాతీయ మండలి నివేదిక 1959 జనవరి 2వ తేదీన ప్రభుత్వానికి అందింది. ఆ మండలి అధ్యక్షులు పూర్తికాలపు అధ్యక్షులుగా వుండాలన్న సిఫార్సును ప్రభుత్వం ఆమోదించలేదు. అవదానికి అత్యంత సముచితమైన వ్యక్తిని నియమించాలనీ, జీతంమీద పూర్తి కాలానికి నియమిస్తే గౌరవ సాంఘిక కార్యకర్తల సేవా సహకారాలు వినియోగించజాలమనీ, ఆ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్రాలలో నే జరుగవలసి వున్నందునా, రాష్ట్రాలు అందుకవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చడం వల్లా కేంద్రంలో సూ సంయుక్త విద్యా సలహాదారు అవసరం లేదని ప్రభుత్వం భావించింది.

థాయ్‌లాండుకు అమెరికా ఆర్థిక సహాయం యింకా అవసరం

బాంకాక్, ఆగస్టు 23(ఏ ఏ ఎన్ ఎస్)

థాయ్‌లాండ్ ఆర్థికావసరాలను పరిశీలించేందు కేర్పరచిన ఐదుగురు అమెరికా దేశస్థుల సంఘం తన పరిశీలనను పూర్తిచేస్తూ థాయ్‌లాండ్ ఆర్థిక పరిస్థితులు చాలవరకు చక్కబడ్డాయని, అయినప్పటికీ కొంతకాలం వరకూ అమెరికా యొక్క ఆర్థికసహాయం అవసరమనీ అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

కొందరుమాత్రం అమెరికా తక్షణమే థాయ్‌లాండ్‌కు ఆర్థికసహాయం ఆపివేయాలని అంటున్నారు.

బ్రిటిష్ గయానాలో నూతన ప్రభుత్వం

డాక్టర్ చెడ్డి జగన్‌కు ఆహ్వానం

జార్జిటౌన్, ఆగస్టు 23

బ్రిటిష్ గయానాలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పరచుటకు నేడోరేపో పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు డాక్టర్ చెడిజగన్‌ను గవర్నర్ సర్ రాల్ఫ్ గ్రేపిలవగలరని తెలుస్తున్నది.

బ్రిటిష్ గయానాయొక్క 35 గురు సభ్యుల శాసనసభకు ఇటీవల జరిగిన ఎన్నికలలో డాక్టర్ జగన్ పార్టీ అధిక మెజారిటీతో ఎన్నికయినది. ఈతని పార్టీకి 20 స్థానాలు రాగా ప్రధాన ప్రతిపక్షమగు పీపుల్స్ నేషనల్ కాంగ్రెసుకు 10 స్థానాలు వచ్చాయి.

ఇల్లుకూలి బాలిక మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

నిన్న ఉదయముమండి ప్రారంభమైన భారీ వర్షమువల్ల మూడు ఇండ్లుకూలి ఒక బాలిక మరణించింది, మరో ఎనిమిది మందికి గాయాలు తగిలాయి.

చర్చిల్ జీవిత చరిత్ర

లండన్, ఆగస్టు 23

ఇక్కడి "థేమ్స్ అండ్ హడ్సన్" గ్రంథ ప్రకాశకులు త్వరలోనే నూతనముగా రచింపబడిన చర్చిల్ జీవిత చరిత్రను వెలువరింపనున్నారు. ఆల్ సోల్స్ కళాశాలకు సంబంధించిన ఎ. యల్. రూస్ దీన్ని గూర్చి యిలా అన్నారు: ఇది మనఅధునికయుగ చరిత్రను సంపూర్ణంగా మహోజ్వలముగా చిత్రించిన మహాగ్రంథం.

చర్చిల్ యొక్క బాల్య, కౌమార, యౌవన, వార్ధక దశలను గురించి పూర్తిగా వ్రాయబడిన యీ గ్రంథం మూడు భాగాలుగా విభజింపబడింది. మొదటి భాగం చర్చిల్ జననమందిన 1874 సంవత్సరం మొదలు అతడు లార్డుఆఫ్ అడ్మిరాల్టి అయిన 1911 వ సంవత్సరంవరకు జరిగిన అతని జీవిత చరిత్రనుచిత్రిస్తుంది, సైనికరంగంలో, రాజకీయ యుద్ధరంగంలో చర్చిల్ చేసిన సాహస కృత్యాలను యీ భాగం పరిపూర్ణంగా వివరిస్తుంది.

సామాన్య ప్రజానికాని కర్థంకాని అనేక విషయాలు యీ మొదటి భాగంలో ఉన్నవి. 1906 లో జరిగిన బ్రిటిష్ యెన్నికల్లో మాంచెస్టర్ లోని యూదులతో అతనిసంబంధ బాంధవ్యాల్ని యీ భాగం వివరిస్తుంది.

(నెఫెన్)

నేషనల్ ఫుట్‌బాల్ కోచ్ ఆఫ్ ఇండియా

మిస్టర్ సయ్యద్ అబ్దుల్ రహీం ఇట్లు వ్రాయుచున్నారు:

నేనొక స్పోర్ట్స్‌మన్‌ను. నాకు నేత్ర పరీక్ష విద్యలో ఏలాటి అనుభవములేదు. ఐనను నా విద్యానుభవమువల్ల భారత దేశమే కాక ప్రపంచపు అనేక దేశములలో పర్యటించుచు తటస్థించినది. ఆదేశాలలో అనేక నేత్ర పరీక్షా క్లినిక్‌లు షోరూంలు చూచుట తటస్థించినది. ఈ సందర్భనా నుభవమువల్ల ప్రపంచ ప్రఖ్యాత నేత్ర పరీక్షా షోరూంలను పోలి మన డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్‌గారి షోరూం అగుపడుచున్నది. డాక్టర్ లుఖ్మాన్‌గారి విషయము చెప్పవలెనన్న సూర్యుని చూపించుటకు దివిటీ పట్టినట్లుండును. నేటికినాల్గు మాసముల క్రితము నా భార్య డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్ర పరీక్ష చేయించుకొని ఒకజత కంటి జోడు తీసికొనినది. అప్పటినుండి కండ్లు సక్రమంగా పనిచేయుచున్నవి. అంతకు క్రితము విడువజాలని తలనొప్పి ఏ మాత్రము లేకుండ పోయినది. నేనును 1961 ఆగస్టు 5వ తేది డా॥ లుఖ్మాన్ గారి షోరూంకుపోయి నేత్ర పరీక్ష చేయించుకొని ఒక కంటిజోడు తీసికొని వాడుటవల్ల పూర్వముకన్న మంచిగా పనిచేయజాలుచున్నాను. గొప్ప అనుభవం, రోగిస్థులయెడ సానుభూతి, సంతోష ప్రియత్వము నిరాడంబరత వీరి ప్రత్యేక గుణములు. డాక్టర్‌గారి ప్రఖ్యాతి ఇనుమడించునాకయని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

మీరును మీ కంటి పరీక్ష చేయించుకొని మీకు అనువగు కంటి అద్దములు తీసికొనుటకుగాను దేశపు ప్రఖ్యాతనేత్ర పరీక్షా నిపుణుని సేవాభాగ్యము పొందండి.

(సంస్థ)

ఆలిండియా రేడియో: హైద్రాబాద్

సరూర్‌నగర్ ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్ లోని 50 ఎకరముల భూమి లో బాగా పెరిగియున్న పచ్చిక కొనుటకు, కోరబడిన డిపాజిట్ పైకం రు. 50/- లతో 4-9-1961 సా॥ 3-00 గం. వరకు అందునట్లు కొటేషనులు కోరబడుచున్నవి.

ఇతర వివరములను స్టేషన్ డైరెక్టర్ ఆలిండియా రేడియో, హైద్రాబాద్ లేక ఇంజనీర్, ఆలిండియా రేడియో, ట్రాన్స్‌మిటింగ్ బిల్డింగ్, సరూర్‌నగర్, హైద్రాబాద్ నుండి పొందవచ్చును.

DA-658(1)/61

6వ సంయుక్త వారం!

విజయా వారి:

జగదేక వీరుని కథ

సాగర్ - హైద్రాబాద్.
2-00, 6-00, 9-30 గం॥

అలంకార్ - సికింద్రాబాద్.
2-30, 6-00, 9-30 గం॥

రామా మోహన్
వరంగల్. నిజామాబాద్.

—విజయ విడుదల.

క్రోధి సం॥ శ్రావణ శు॥ త్రయోదశి
సా. 4-9 ఉపా. 10-14
ప. వ. 1-43 మొ: 2-11 వరకు
(శాలివాహన శకము: 2-6-1883)
24-8-1961 గురు వారము

"పొందు సత్వరజస్తమంబులు విశుద్ధ సంతరాత్ముఁ బాంసువ్రాత మనిలుఁ జెందు నట్లు సద్వివేకమునఁ దదంతరంబు బుధుఁడు గాంచి యగ్గుణములఁ బొరయకుండు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 ఆగస్టు 1961
గురు వారము

విద్యావంతులలో నిరుద్యోగము

-అ శ్రీ-

లోకసభలో నొక ప్రశ్నకు జవాబుచెప్పుచు కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ డిప్యూటిమంత్రి శ్రీ ఆబిద్ అలీ., దేశములోని విద్యావంతులయందు వ్యాపించియున్న నిరుద్యోగానికి సంబంధించిన వివరాలను వెల్లడిచేసియున్నారు. ఈ వివరాలను గమనించి, ఆలోచించవలసిన ఆవశ్యకత యెంతయో కలదు. పట్టభద్రులైన వారిలో యేబది వేలమందికి పైచిలుకుగా నిరుద్యోగులై యున్నారని తెలియజేయబడినది. స్వయముగా కేంద్ర ప్రభుత్వ శాఖపక్షాన యీయబడిన యీ వివరాలు దేశములోని నిరుద్యోగ స్వరూపమును వెల్లడిచేయుచున్నవి.

విద్యావంతులైన యువకులు నిరుద్యోగులై యుండు పరిస్థితి అభిలషణీయము కాజాలదు. చదువుకొనిన యువతీ యువకులు పనిపాటలులేక సోమరులై యుండుట దేశక్షేమానికి భంగకరమైనదికూడ మనము యీసందర్భమున గుర్తించవలసి యుండును, ఏవృత్తి లేనందువలన ఆర్థికబాధలలో చిక్కుకొని, జీవితాలను గడపుట దుర్భరముగా పరిణమించి అసంతృప్తులైన యువతీ యువకుల సంఖ్య దేశములో హెచ్చుగా నుండుట ప్రమాదకరమైన పరిస్థితి. అందుచేత విద్యావంతులైన యువతీ యువకులకు తగిన వృత్తులను కల్పించు విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధవహించవలసి యుండును.

దేశములో పారిశ్రామిక వ్యాప్తి ఫలితముగా నిరుద్యోగము కొంత తొలగిపోవు అవకాశము కలదు. మొదటిరెండు ప్రణాళికలలో భారీపరిశ్రమలు కీలక పరిశ్రమలు మనదేశములో కొన్ని స్థాపితమైనవి. తత్ఫలితముగా జరుగవలసిన పారిశ్రామిక వ్యాప్తి యిప్పుడిప్పుడే ప్రారంభమైనది. కొన్ని సంవత్సరాలలో క్రొత్త పరిశ్రమలు తగినన్ని స్థాపితమై, విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుట జరుగగలదని చెప్పవచ్చును. కాని ప్రతిసంవత్సరము నిరుద్యోగులైన విద్యావంతుల సంఖ్యగూడ పెరుగుచున్నది. ఈ పెరుగుదలకు అనుగుణముగా పారిశ్రామిక వ్యాప్తి జరుగవలసియుండును. విద్యావంతులైన యువకులు కుటీర పరిశ్రమల వైపు తమ దృష్టిని మరలించవలసియుండును. లఘు పరిశ్రమలు హెచ్చుగా స్థాపితమైనచో యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించుటకు ఉపయుక్తము కాగలదని చెప్పవచ్చును. మొత్తముమీద దేశములోని పబ్లిక్ రంగములోను ప్రైవేటురంగములోను యితోధికముగా పరిశ్రమల స్థాపన మరియు వ్యాప్తి జరుగవలసియుండును. లేకపోయినచో పెరుగుచున్న జనాభా మరియు విద్యావంతులై నిరుద్యోగులైన యువతీ యువకులు దేశానికి క్లిష్టసమస్య కాగలరని చెప్పవచ్చును.

మన విద్యా విధానములో గూడ యిందుకు అనుగుణమైన మార్పులను చేయవలసియుండును. ఈనాడు ఉన్నత విద్యా విభూషితుడైన పట్టభద్రుడు ఉద్యోగము లభించనిచో మరియే వృత్తిని అవలంబించగల శక్తిని కలిగియుండుటలేదు. ఈ లోటును నివారించుట మిక్కిలి అవసరము. అంతేకాదు, ఉన్నత విద్యారంగములో ప్రవేశము కూడ కొంత పరిమితము చేయవలసి యుండును. మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన ప్రతివిద్యార్థి, కనులుమూసికొని, భవిష్యత్తునుగూర్చి యేమియును ఆలోచించక కళాశాలలో ప్రవేశించి, పట్టభద్రుడైన తరువాతనే తన జీవితసమస్యను ఆలోచించుచుండును. ఇది సరియైన పద్ధతి కాదు. సెకండరీ దశలోనే ప్రతి విద్యార్థి యేదోయొక వృత్తిని అవలంబించుటకు శక్తిని సంపాదించి తన భవిష్యత్తును అందుకు అనుగుణముగా రూపొందించుకొనవలసియుండును. ఇందుకు వృత్తివిద్యాబోధన గావించు సంస్థలను యితోధికముగా స్థాపించవలసి యుండును. ఇటువంటి సంస్థలలో ప్రవేశ అవకాశాలు లేకపోయినందువలన చాలమంది విద్యార్థులు తమకు అభిరుచి ఉన్నను లేకపోయినను, కళాశాలమీద విరుగబడుచున్నారు. అందుచేత యీ సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి, యువతీయువకులు తమ యోగ్యతకు, అభిరుచికి అనుగుణముగా, వివిధ వృత్తులలో ప్రవేశించునట్లుగా మన విద్యా విధానమును రూపొందించవలసి యుండును. విద్యావంతులలో నిరుద్యోగ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలను తీసికొనవలసి యుండును.

యావద్భారత వైద్య సమావేశం

గుజరాత్‌లోని తలోడ్‌లో

రాజకోట, ఆగస్టు 23

యావద్భారత ఆయుర్వేదమండలి (ఇదిదేశవాళీ వైద్యం చేసేకొందరు వైద్యుల కలయికవల్ల ఏర్పడ్డది) డిసెంబరు 16,17 తేదులలో సబర్‌కాంతజిల్లాలోని తలోడ్‌లో కలుసుకొననున్నది.

దేశంలో పలు ప్రాంతాలనుండి వైద్యప్రముఖులువచ్చి యీ మహాసభలో పాల్గొంటారు.

కొన్ని మొక్కలు, ఇంకా వైద్యానికి పనికివచ్చే పలువిధముల చెట్టుకొమ్మలు, ఆకులలములు మొదలైనవి అక్కడ ప్రదర్శింపబడుతవి. ఇవిముఖ్యముగా దేశవాళీవైద్యంతో ఉపకరించునవి.

(నెఫెన్)

విదేశ వ్యాపార సంస్థల సలహా సంఘం

రవాణాశాఖ కార్యదర్శి ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

భారతదేశం యొక్క ప్రస్తుత వ్యాపారశేషం ప్రతికూలముగావున్నందునా, చెల్లింపులఇబ్బందుల దృష్ట్యానూ బ్రిటను ఐరోపాఉమ్మడి మార్కెటులో చేరే పక్షంలో పరిస్థితి ఇంకా క్లిష్టతరం కానున్నందు రవాణా రేవుల పెంపుదల ప్రతిపాదనలు మనకు తీవ్రమయిన నష్టాన్ని కలిగించగలవని కేంద్ర రవాణాశాఖ కార్యదర్శి శ్రీ జి వెంకటేశ్వరఅయ్యర్ విదేశ వ్యాపారం కొనసాగిస్తున్న వర్తకుల సలహా సంఘం సమావేశం ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

ప్రాచ్యదేశాలకు రవాణా అయ్యే సరుకులపై కేవులు నూటికి 10వంతులు పెంచుతూనూ భారతదేశపు ఎగుమతులయి తలపెట్టిన పెంపుదలను వెల్లడిస్తూ ఇండియా-యూనైటెడ్‌కింగుడం సమావేశం చేసిన నిర్ణయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆయన పైవిధముగా అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

మనం దిగుమతి చేసుకునే సరుకుల రవాణా కేవులు పెరగడంవల్ల దిగుమతులకు మనం ఎక్కువ మూల్యము చెల్లించవలసివస్తుంది. మన ఎగుమతి వ్యాపారాన్ని పెంపొందించడానికి జరుగుతున్న కృషికి అంతరాయము కలుగుతుంది ఎగుమతుల పెంపుదల విధానం ఫలితంగా సరుకుల రవాణా పెరుగుతుంది. అందువల్ల యీ కొత్త భారము మనమీదపడకతప్పదు. ఇది దూరదృష్టితో చేసిన చర్యకాజాలదు.

అంతేగాక అట్టిచర్యకు ఇది తరుణమూకాదు. రహస్య రిబేట్లు యిస్తున్నారని ఒకసాకు చెపుతున్నారు. కాని ఉమ్మడి మార్కెటు యీ రిబేట్లను రద్దుచేయడమేగాక కొంతమొత్తాన్ని ఆదా కూడ చేయకలుగుతుంది. ఈ పరిస్థితులలో ఇట్టి నిర్ణయం అవాంఛనీయం.

కొచ్చిన్ రేవుకు సంబంధించినంత వరకూ ఇండియా-బ్రిటన్ - ఐరోపా దేశాల సమావేశము యీ ఆదనపు చార్జీని రద్దుచేసినా, అమెరికా, ఉత్తర అట్లాంటిక్ రేవులనుంచి కొచ్చిన్‌కు వచ్చే నౌకల శాలూకు సంస్థలు, టన్నుకు 4 డాలర్లు చార్జీ విధిస్తూనే ఉన్నాయి. ఆ సంస్థలు ఈ విషయాన్ని తిరిగి పరిశీలించాలి.

"ఉమ్మడి ఏర్పాట్లు" సక్రమముగా అమలు జరగడములేదని అనేకమంది ఎగుమతి వ్యాపారులనుంచి ఫిర్యాదులు వచ్చాయనీ, యీ విషయాలను ఆ సమావేశము అధ్యక్షుడు ఇటీవల భారతదేశానికి వచ్చినప్పుడు నివేదించగానే ఆ యజమానులు, ఎగుమతి వ్యాపారులు, బ్రోకర్ల ప్రతినిధులుగల సమన్వయ సంఘాలు బొంబాయి, కలకత్తాలలో నెలకొల్పారనిచెప్పారు. ఈ సంఘాలు సమస్యలను తక్షణం పరిష్కరించడానికి తగిన అధికారాలుండాలి.

కలకత్తా రేవుకు రెండవ ఋణము విషయములో ప్రపంచ బ్యాంకుతో జరిపిన సంప్రదింపులు ఫలప్రదమైనాయి. ఆరేవు కమీషనర్లకు రు. 10 కోట్ల ఋణము లభించగలదు. ఐక్య రాజ్యసమితి ప్రవీణులు డాక్టరు డి. ఎం. మెక్‌డావెల్ మొదలైనవారు హుగ్లీనది విషయమై పరిశీలనలు కొనసాగిస్తూనే ఉన్నారు. వారి సిఫార్సులు అంతవరకూ అమలుజరుగుతున్నాయి.

మదరాసు రేవులో ఆరు అదనపు షెడ్డుల నిర్మాణము 1962 ఆఖరుకో లేక 1963 మొదట్లోనో పూర్తి అవుతుంది.

విశాఖపట్టణం రేవు విషయములో నాల్గవ బెర్తు ప్రత్యేకము పని పూర్తయింది బెర్తుల నిర్మాణానికి కంట్రాక్టులు ఇవ్వబడ్డాయి. ముడిఖనిజాలను నౌకలోకి ఎక్కించే యంత్రంయొక్క ప్లాను పూర్తయింది.త్వరలో పెండ్లుపిలవబడతాయి. 1960 మే నుంచి స్టైడోర్ కార్మికులు 17 చిన్న సమ్మెలు చేశారు.

కొచ్చిన్ రేవు విషయములో 4వ బెర్తు నిర్మాణము కొనసాగుతున్నది. కాండ్లారేవు అభివృద్ధి కృషి నిర్వహించబడుతున్నది.

తూత్తుకుడి, మెంగళూరు రేవులను పెద్దరేవులుగా రు. 22.67కోట్ల వ్యయముతో నిర్మించడానికి ప్రభుత్వము నిర్ణయించింది. దానికిగాను రు. 10 కోట్లు తృతీయ ప్రణాళికలో కేటాయించబడ్డాయి. మిగిలినది చతుర్థ ప్రణాళికలో కేటాయిస్తారు.

చిన్న రేవుల అభివృద్ధి పథకాలన్నీ, మధ్యరకం రేవుల అభివృద్ధి సంఘము సిఫార్సుల మేరకు తృతీయ ప్రణాళికలో చేర్చబడ్డాయి.

రేవులలో కార్మికుల వ్యవహారాలు సంతృప్తికరముగా ఉన్నాయి. కాని యీఏడాది మే నెలలో జీజీభాయ్ కమిటీ నివేదిక వెలువడే సందర్భంలో బొంబాయి, కలకత్తా, మదరాసులలోని కొన్ని యూనియన్లు అదనపు కోర్కెలను ప్రకటించి, తీర్పుకపోతే సమ్మె చేస్తామని నోటీసులు ఇచ్చారు. తరుణములో కార్మిక సంఘాలతో సంప్రదింపులు ప్రారంభించారు.

హిందీలో ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక

హైద్రాబాదు, ఆగస్టు 23

ప్రస్తుతం తెలుగు, ఇంగ్లీషు, ఉర్దు భాషలలో ప్రచురించబడుచున్న ఆంధ్రప్రదేశ్ మాసపత్రికను హిందీలో కూడా ప్రచురించడానికి నిర్ణయించారు. దీని సంవత్సరచందా కూడా మూడు రూపాయలే. వలయువారు చందాడబ్బును ముందుగానే హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధముల శాఖ డైరెక్టరుకు పంపాలి.

స్కూలర్ షిప్పుల పునరుద్ధరణ

ప్రస్తుతం యివ్వబడుతున్న రియాయితీ మరియు యితర స్కాలర్ షిప్పుల పునరుద్ధరణకొరకై తిరిగి దరఖాస్తులు ఫారములు పంపాల్సిన అవసరంలేదని, విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించారు. విద్యా సంస్థల అధిపతులను స్కాలర్ షిప్పుల పునరుద్ధరణ ప్రతిపాదనలను దరఖాస్తుల అవసరం లేకుండానే ప్రభుత్వానికి పంపాల్సిందిగా కోరడమైనది. విద్యాసంస్థ జారీ చేసే ప్రోగ్రెస్ నివేదికనుబట్టి స్కాలర్ షిప్పుల పునరుద్ధరణ జరుగుతుంది.

భూయజ్ఞ చట్టం పొడిగింపు

తెలంగాణాప్రాంతంలో అమలులో వున్న 1951 శ్రీఆచార్యవినోబాభావే సర్వోదయ భూయజ్ఞ హైద్రాబాదు భూమ్యాదాయ నిబంధనావళిని 1962 ఫిబ్రవరి 9 వ తేదీవరకు అంటే మరో సంవత్సరం పాటు పొడిగించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి వర్తించే సమగ్ర శాసనాన్ని రూపొందించటానికి వ్యవధికావల్సి వున్నందున యీ పొడిగింపు జరిగింది.

కార్మికసంఘం నమోదు

ఆంధ్ర, వైద్య, ఆరోగ్యజాతీయ సిబ్బంది సంఘం-15వ లేను, అరందల్ పేట, గుంటూరు-2- భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదైనది. శ్రీయుతులు టి. రంగారెడ్డి, మొహమ్మద్ అలీగారలు యీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తారు.

ఆర్టుసిల్కు-మూలు దిగుమతికై దరఖాస్తులు

1961 ఆగస్టు 8 వ తేదిన చెక్స్ టైల్ కమిషనరు జారీచేసిన ఉత్తర్వు నెం 3-61-ఎ.యస్.వి. ననుసరించి భారతరాష్ట్ర పేర్కిడింగ్ కార్పొరేషనుచే ఇటలీనుండి దిగుమతి చేసుకొనబడే రు 150 లక్షల విలువగల ఆర్టుసిల్కు మూలుకొరకై ఆంధ్రప్రదేశ్ చేనేతశాఖ డైరెక్టర్ దరఖాస్తులు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత శాఖ డైరెక్టర్ నిర్దేశించిన విధంగా నమోదైన ఆర్టుసిల్కు మగ్గాలుగల చేనేత మాస్టర్ వీవర్సు సంఘాలు కోటాలు నిర్ణయించే అడ్వాన్సు కార్డులకొరకు దరఖాస్తులు పంపుకోవచ్చు. దరఖాస్తు ఫారములు, తదితర వివరాలకొరకు సంఘాలుతమప్రాంతంలోని సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారును సంప్రదించవలెను. యీ విషయంలో చేనేతశాఖ డైరెక్టర్ చేనేరుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. దరఖాస్తులను మూడు ప్రతులుగా వ్రాసి తమప్రాంతపు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ ద్వారా చేనేతశాఖ డైరెక్టర్‌కు 1961 సెప్టెంబరు 4వ తేదీ లోపున అందునట్లు పంపుకోవలెను. గడువుదాటినతర్వాత దరఖాస్తులు స్వీకరించబడవు.

మెహందీ వేళ్ళ వాటికలో పికెటింగు

హైద్రాబాద్, ఆగస్టు 23

హైద్రాబాదులోని మెహందీలో కాపురముంటున్న నాట్యకత్తెలు, గాయనులు (వేశ్యలు) ఆప్రాంతాన్ని ఖాళీచేసి మరో చోటికి తరలిపోవాలని స్థానికన్ని మత సంస్థల సంయుక్త సమితి ఆధ్వర్యాన 8 రోజుల నుంచి శాంతియుతంగా పికెటింగ్ సాగుతున్నది. మెహందీలో వేశ్య వాటిక వున్నందున ఆ పరిసరాలలో నివసించే గౌరవకుటుంబీకులకు యిబ్బంది ఏర్పడిన కారణాన దానిని తొలగించుటకు సమితి ఈఉద్యమాన్ని ప్రారంభించింది. పికెటింగ్ ప్రారంభమైనమీదట యిప్పుడు వేశ్యల ఆదాయం మందగించిందని ఆప్రాంతంలో విలాసపురుషుల రద్దీ తగ్గిందని అంచనా వేయబడుచున్నది.

86 శాసనసభా స్థానాలకు పి.ఎస్.పి పోటీ

హైద్రాబాద్, ఆగస్టు 23

ప్రజాసోషలిస్టు పార్టీ వారు ఆంధ్రప్రదేశ్ నుండి 86 శాసనసభాస్థానాలకు 12 లోకసభ స్థానాలకు పోటీచేయడానికి నిర్ణయించారు. పోటీచేసేశాసనసభాస్థానాల్లో 32 స్థానాలు తెలంగాణాకు చెందినవి ఉండగలవట. హైద్రాబాద్ నగరంనుండి శాసనసభ, లోకసభస్థానాలకు పి.ఎస్.పి. పోటీఉంటుందని పార్టీ రాష్ట్రకార్యదర్శి నేడు తెలిపారు.

జాతీయాదాయం

1960-61 వ సంవత్సరానికి ప్రాథమిక అంచనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కేంద్ర గణాంకవ్యవస్థ రూపొందించిన ప్రాథమిక అంచనాల ప్రకారం, వాస్తవికమైన భారత జాతీయాదాయం 1959-60 లోకన్న 1960-61లో 6 5 శాతం పెరిగిందని కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి కాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఇందులో యీవివరాలున్నాయి:

"ఈమొత్తం పెరుగుదలలో వ్యవసాయరంగం ద్వారానే 2.7 శాతం పెరుగుదల సాధించబడింది. మిగిలిన రంగాలద్వారా 3.8 శాతం పెరుగుదల సాధించబడింది. కొద్దిసమాచారం ఆధారంగానే ఈ అంచనాలు రూపొందించబడినందున, వచ్చే సంవత్సరారంభములో విడుదలయ్యే జాతీయ ఆదాయ వార్షిక పత్రంలో ఈఅంచనాలు మారవచ్చు.

1948-49 వ సంవత్సరపు ధరలు ఆధారంగా, 1960-61 సంవత్సరంలో జాతీయాదాయం ఏ ఏ రంగాలవల్ల ఎంతెంత పెరిగింది దిగువశాతములలో ఇవ్వబడింది.

వ్యవసాయం 6.9. గని తవ్వకం, ఫ్యాక్టరీలు 11.9. కమ్యూనికేషన్లు 6.6. రైల్వేలు 7.0. వ్యవస్థీకృతమైన బ్యాంకింగు, భీమాసంస్థలు 11.4. ఇతర వాణిజ్య రంగాలు, రవాణా 7.8. ఇతర రంగాలు 3.8. అన్నిరంగాలు 6 5.

1948-49 వ సంవత్సరపు ధరలు ఆధారంగా, 1950-51, 1955-56, 1960-61 సంవత్సరాలలో జాతీయ ఆదాయం, తలసరి ఆదాయం అంచనాలు క్రింది పట్టికలో పొందుపరచబడ్డాయి.

1950-51	రు. 88.5 కోట్లు	రు. 247-5.	
1955-56	రు.104.8 కోట్లు	రు. 267.8.	
1956-57	రు. 110.0 కోట్లు	రు. 275.6.	
1957-58	రు.108.9 కోట్లు	రు.267.4.	
1958-59	రు.116.5 కోట్లు	రు. 280-2.	
1959-60	(ప్రాథమిక) రు. 117.6 కోట్లు	రు. 276-9.	
1960-61	(తాత్కాలిక) రు. 125.3 కోట్లు	రు. 288.3.	

వాస్తవికమైన జాతీయాదాయము పెరుగుదల ప్రథమప్రణాళికాకాలంలో 18.4 శాతంకాగా.ద్వితీయ ప్రణాళికాకాలంలో 19.6 శాతం, 1959-60 లోకన్న 1960-61 లో జాతీయాదాయం పెరుగుదల (6 5 శాతము) ద్వితీయ ప్రణాళికా కాలంలో సాలునరి సగటు పెరుగుదల 3.9 శాతం కంటే చాలా ఎక్కువే.

...—

రాజకీయ బాధితుల బిడ్డలకు ఉచితవిద్యా సౌకర్యాలు

హైద్రాబాదు, ఆగస్టు 23

రాజకీయ బాధితుల పిల్లలకు పౌత్రులకు ఉచిత విద్యా సౌకర్యాలు చేకూర్చేపథకం అమలుకు అయ్యే ఖర్చులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగముభరించే పద్ధతిపై కేంద్రప్రభుత్వం దానిని ఆమోదించింది.

డా॥ పి. శ్రీదేవి స్మారక సభ

సంగారెడ్డిలో

సంగారెడ్డి, ఆగస్టు 23

డా॥ పి. శ్రీదేవి మృతికి సంతాప సూచకంగా ఆంధ్ర రచయితలసంఘం, సంగారెడ్డిశాఖవారు శ్రీ దేవీప్రసాద్ గారి అధ్యక్షతన ప్రభుమందిర్‌లో సమావేశమయ్యారు.

మృతికి సంతాపసూచకంగా 2నిముషములమౌనముగానిలబడినారు. తదుపరి శ్రీ ఎన్. ఇన్నయ్య మాట్లాడుతూ శ్రీ దేవి జీవిత విశేషాలను' రచన విశిష్టతను ముచ్చటిస్తూ ఆమె మరణం తెలుగు నాటికి తీరనిలోటన్నారు, శ్రీ ఎ.సి. అన్నప్ప మాట్లాడుతూ ఆంగ్లనవలా సాహిత్య పరిణామాన్ని పేర్కొంటూ స్త్రీనవలా రచయితల ప్రాధాన్యమును వివరించారు. తెలుగు సాహిత్యంలో నవలాప్రాముఖ్యాన్ని, ప్రచారాన్ని ప్రస్తావించారు. అలతిగావున్న నవలారచయిత్రులలో శ్రీ దేవి తన "శాలాతీత వ్యక్తులు" ద్వారా అగ్రస్థానము వహించినదని అన్నారు.

శ్రీ దేవీప్రసాద్ తమ అధ్యక్షోపన్యాసములో శ్రీ దేవివంటి నవలాకారిణులు మరెందరో సృష్టిచేయాలన్నారు.

ఫతేసింగ్‌కు నెహ్రూ లేఖ

అమృతసర్, ఆగస్టు 23

ప్రధాని నెహ్రూ ఫతేసింగ్‌కు వ్రాసిన లేఖలో ఆగస్టు 24 మినహా ఏవైనా సాయంత్రము 6 నుండి 7 గంటల మధ్య తమను వచ్చి కలుసుకోవచ్చని తెలిపారు.

ఫతేసింగ్ పంజాబీసూబావిషయమై నెహ్రూ సంప్రదించదలచిన శామురావడానికి సిద్ధమేనని సమాధానమిచ్చాడట.

కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం

సెప్టెంబర్‌లో బ్రిటిష్‌రాణిచే ప్రారంభోత్సవం

లండన్, ఆగస్టు 23

కామన్వెల్తు పార్లమెంటరీ సంఘం ఆధ్వర్యాన కామన్వెల్తు దేశాల పార్లమెంట్ ప్రతినిధుల సమావేశం లండనులో సెప్టెంబరులో జరుగుతుంది. 120 మంది ప్రతినిధులు పాల్గొంటారు. బ్రిటిష్‌రాణి సమావేశమును ప్రారంభించుతారు. కామన్వెల్తు పార్లమెంటరీ సంఘంలో 5,500 మంది సభ్యులున్నారు. రెండు సంవత్సరాలకొకసారి ఈ సమావేశములు జరుగుతూంటవి. నాలుగు సంవత్సరాలకిందట ఢిల్లీలో జరిగినది కామన్వెల్తు పార్లమెంట్ సంఘం సమావేశము.

సెప్టెంబరు సమావేశమునకుభారత దేశమునుంచి వెళ్ళే ప్రతినిధులు: లోకసభ సభాపతి శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్-ప్రతినిధివర్గం నాయకుడు, లోకసభ ఉపసభాపతి సర్దార్ హుకుంసింగ్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.వి. కృష్ణమూర్తి రావు. లోకసభ సభ్యులు శ్రీ విభూతి మిశ్రా, ఎ. ఎం. తరీక్, రాజ్యసభ సభ్యుడు దివాన్ చమన్‌లాల్, గుజరాత్ శాసనసభ సభాపతి శ్రీ మాన్ సింహ్‌జీ భాసాహెబ్ రాణా, మహారాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ సాయాజీ లక్ష్మణ్ శైలం, పశ్చిమ బెంగాల్ స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఐ. డి. జలాన్, ఉత్తర ప్రదేశ్ శాసనసభ సభ్యుడు శ్రీ దేవకీనందన్ విశిష్ట్, పంజాబ్ స్థానిక పరిపాలనాశాఖ మంత్రి పండిత మోహన్ లాల్, రాజస్థాన్ శాసనసభ సభాపతి శ్రీ రామ్‌నివాస్ మిర్దా, ప్రతినిధి వర్గం కార్యదర్శి శ్రీఎస్.ఎన్.ముఖర్జీ లండన్‌లోని వెస్టు మిన్‌స్టర్ హాలులో సమావేశమును సెప్టెంబరు 25నతేదీన రాణి ప్రారంభించుతారు. సమావేశములు పార్లమెంట్ భవనములోని రాయల్ గ్యాలరీలో జరుగుతవి.

నాగదుండగుల చర్య

డాక్టర్ ఇంకంగ్లూబావోకు గాయాలు

మిల్లాంగ్, ఆగస్టు 23

నాగప్రజాకన్వెన్షన్ అధ్యక్షుడు నాగప్రాంత పాలక శాత్కాలిక సలహామండలి చైర్‌మన్ అగు డా॥ ఇంకంగ్లూ బావోపై మాలోక్ చాంగ్ పట్టణంలో నాగదుండగులు శాల్పులు జరిపి గాయపరచారు. డాక్టరు ఇంకంగ్లూ బావో సైనిక ఆస్పత్రిలో చేర్చబడినాడు.

తన ఫార్మసినుండి ఈడాక్టరు తిరిగి వస్తుండగా ఒక దుండగీడు వెంబడించి ఈతనిపై కాల్పు జరిపాడు. పట్టణ మధ్యలోనే ఈ సంఘటన జరిగింది.

'ఉస్మానియా' ఆంగ్ల భాషఅధ్యాపకులు శ్రీ కృష్ణమ్మరాజీనామా

సీనియారిటీ గుర్తించనందుకు నిరసనగా

హైద్రాబాదు, ఆగస్టు 23

ఉస్మానియా విశ్వవిద్యాలయఆంగ్ల భాష అధ్యాపకులు శ్రీ బి.జి. ఆర్. కృష్ణమ్మ తన సీనియారిటీని యూనివర్సిటీ అధికారులు గుర్తించనందుకునిరసనగా అధ్యాపక పదవికి యీనెల21న రాజీనామా యిచ్చారు. ఈ సందర్భములో విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షునికి ఆయనఒక లేఖ కూడ వ్రాశారు.

శ్రీ కృష్ణమ్మ 16 యేండ్లుగా సంస్థలో అధ్యాపకులుగా వున్నప్పటికి ఆయన సీనియారిటీ గుర్తించబడలేదు. అంతే కాకుండా హైద్రాబాద్‌లోని ఆర్టుస (సాయం) కళాశాలనుంచి సిటీ కాలేజీకి శ్రీ కృష్ణమ్మను బదిలీ చేశారని తెలుస్తున్నది.

ఉత్తర్ ప్రదేశ్‌లో వరద నిరోధక పథకాలు

లక్నో, ఆగస్టు 23 (నెఫెన్)

ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రవాహ నిరోధక పథకాలకు రు. 57,500

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతికవిద్యాశాఖ

ప్రకటన

తెలంగాణా ప్రాంతంలోని విద్యాసంస్థలలో వివిధతాత్కాలిక ఉద్యోగాలకై తెలంగాణా ప్రాంతానికి చెందిన వెనుకబడిన తరగతులు, నిమ్నజాతులు, నిమ్నతెగల అభ్యర్థులు తగిన అర్హతలు గలవారు దరఖాస్తులను, డైరెక్టర్ సాంకేతిక విద్యాశాఖ, హైద్రాబాదుకు ఆగస్టు 31వ తేదీవరకు అందునట్లు పంపుకోవాలి.

1. అసిస్టెంటు లెక్చరర్:- ఇనిస్ట్రక్టర్స్ డ్రాఫ్ట్స్‌మెన్. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, టెలికమ్యూనికేషన్, ఆటోమోబాయిల్ ఇంజనీరింగ్.
వేతనము:- రు. 150-7½-210-10-300.

2. డిమాన్ స్ట్రేటర్స్:- సివిల్, ఎలక్ట్రికల్ మెకానికల్ ఆటోమోబాయిల్, టెలికమ్యూనికేషన్, ఇంజనీరింగ్.
వేతనము:- రు. 120-5-140-7½-200.

3. వర్క్‌షాప్ ఇనిస్ట్రక్టర్స్:- (స్మిత్తీ మెషిన్‌షాప్)
వేతనము:- రు. 100-5-140-7½-200.

4. సూపర్ వైజరీ ఇనిస్ట్రక్టర్స్:- వేతనము: 150-300.

5. డ్రాయింగ్ ఇనిస్ట్రక్టర్స్:- మెకానికల్.
వేతనము:- రు. 90-4-110-5-150-7½-180.

6. రేడియో మెకానిక్:- వెల్డర్, ఇనిస్ట్రక్టర్, ఎలక్ట్రీషియన్.
వేతనము: రు. 90-4-110-5-150-7½-180.

అర్హతలు:-

మొదటి 1, 2 ఉద్యోగాలకు.

1. భారత దేశంలోని యేదేని విశ్వవిద్యాలయం, లేదా కళాశాల నుంచి ఇంజనీరింగ్ లేక టెక్నాలజీ విభాగంలో డిగ్రీ లేక డిప్లొమాపొందిన వారు

లేక

2. టెక్నాలాజికల్ డిప్లొమా యెగ్జామినేషన్ బోర్డునుండి డిప్లొమా పొంది గుర్తించబడిన సంస్థలో సంవత్సరానికి తక్కువ గాకుండా ప్రత్యక్ష అనుభవం పొందిన వారు.

లేక

పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఇచ్చే పారిశ్రామిక పాఠశాల యోగ్యతా పత్రంపొంది మొత్తం 5 సంవత్సరాల ప్రత్యక్ష అనుభవంలో ఒక సంవత్సరం పాటు బోధనానుభవం కలిగి వున్నవారు.

నెం. 3వ ఉద్యోగం:- వర్క్‌షాపు ఇన్‌స్ట్రక్టర్.

1. ఆంధ్ర టెక్నాలాజికల్ డిప్లొమా యెగ్జామినేషన్ బోర్డు డిప్లొమా,

లేక

2. అ. కనీస సాధారణ విద్యాయోగ్యత కలిగి,

ఆ. ఐ. యన్. యల్. సి. లేక క్రాఫ్ట్స్ మెన్ షిప్పులో డిప్లొమా పొంది రెండు సంవత్సరాలకు తక్కువ గాకుండా ప్రత్యక్ష అనుభవం గడించినవారు.

నెం. 4 ఉద్యోగం:- ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య మరియు శిక్షణ డిప్లొమా యెగ్జామినేషన్ బోర్డుయొక్క డిప్లొమా లేక వి. జె. టి. ఐ. బొంబాయి, లేక హైద్రాబాదు ప్రభుత్వ సాంకేతికశాఖ డిప్లొమాలను గుర్తించబడిన సంస్థలో సంవత్సరానికి తక్కువ గాకుండా ప్రత్యక్ష అనుభవం కలిగివుండాలి. కార్యనిర్వహణలో అనుభవంగల వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

నెం. 5 ఉద్యోగం:- ఆంధ్ర, మద్రాసులలోని టెక్నాలాజికల్ డిప్లొమా యెగ్జామినేషన్ బోర్డు, డిప్లొమా గాని లేక ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాబోర్డు, యొక్క డిప్లొమా గాని పొందినవారు డ్రాయింగ్ ఆఫీసులో సంవత్సరానికి తక్కువగాకుండా ప్రత్యక్ష అనుభవం సంపాదించిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

నెం. 6 ఉద్యోగం:- ఆంధ్ర, మద్రాసురాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖలోని పారిశ్రామిక పాఠశాల యోగ్యతా పత్రం లేక హైద్రాబాదు లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ యోగ్యతా పత్రం లేక భారత ప్రభుత్వ కార్మికశాఖ క్రాఫ్ట్స్ మెన్ డిప్లొమా పొందియుండి, మూడు సంవత్సరాల ప్రత్యక్ష అనుభవం కలిగి వున్నవారు

గమనిక:- ఆంధ్ర టెక్నాలజికల్ డిప్లొమా ఎగ్జామినేషన్ బోర్డుయొక్క డిప్లొమా, హైద్రాబాదు ప్రభుత్వ డిప్లొమాకూ, మద్రాసు టెక్నాలజికల్ డిప్లొమా ఎగ్జామినేషన్ బోర్డు డిప్లొమాకూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాబోర్డు డిప్లొమాకు సమానమైనది. కాకినాడ, అనంతపురంలలోని ఇంజనీరింగ్ కళాశాలల నుండి కంప్రెస్ డిప్లొమా పొందిన వారుకూడా దరఖాస్తులు పంపవచ్చును. అయితే వారి డిప్లొమాలను ఉత్తరోత్తరా నిబంధనావళితో చేర్చవలసి వుంటుంది.

3. వయస్సు:- అసిస్టెంటు లెక్చరర్ ఇన్‌స్ట్రక్టర్స్, డ్రాఫ్ట్స్‌మన్ ఇన్‌స్ట్రక్టర్స్ ఉద్యోగాలకు వయస్సు 1961 జూలై 1 వ తేదీనాటికి 28 సంవత్సరాలకు మించకుండా వుండాలి. ఇతర ఉద్యోగాలకు అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాలకు మించరాదు.

4. దిగువ వివరాలు తెల్పుతూ దరఖాస్తులు పంపాలి.

అ. పూర్తి పేరు- విడి అక్షరములలో.
ఆ. 1961 జూలై 1 వ తేదీనాటికి వయస్సు... పుట్టిన తేది...
ఇ. జాతి, ప్రాంతం.
ఈ. కులం-, వెనుకబడిన తరగతులు, నిమ్నజాతి, నిమ్న తెగల అభ్యర్థులైతే.
ఉ. సాంకేతిక విద్యా అర్హతలు.
ఊ. ప్రత్యక్ష అనుభవం, బోధనానుభవం,
ఋ. ఉద్యోగంలో వున్నవారైతే, వుద్యోగం కాలం పొందిన జీతం, వుద్యోగ విరమణకుగల కారణం.
ఋ. ప్రస్తుత ఉద్యోగపు వివరాలు.
ఎ. మాతృ భాష.
ఏ. జన్మస్థలం, జిల్లా.

ఉ నుంచి ఋ వరకు గల అంశాల విషయంలో వివరాలు వ్రాయునప్పుడు అభ్యర్థి ఏ తేదీ నుంచి ఏ తేదీ వరకు ఏ సంస్థలో చదివింది లేదా ఉద్యోగం చేసింది లేదా బోధన చేసింది లేదా ప్రత్యక్షానుభవం పొందింది స్పష్టంగా పేర్కొనవలెను. సర్టిఫికెటు డిగ్రీ, డిప్లొమాలలో పొందిన శ్రేణిని ఉదహరించవలెను.

5. ఉద్యోగస్థులు తమ ఆఫీసుల ద్వారా దరఖాస్తులు పంపుకోవాలి.

6. మొదట యీ నియామకాలు కేవలం తాత్కాలిక ప్రాతిపదికపై జరుగుతాయి.

ఈ కాలంలో అర్హులుగా తేలినవారిని సమీకరించబడిన వేతనాలను పురస్కరించుకొని మెరిట్ ప్రాతిపదికపైనా, నిబంధనావళి ననుసరించి రెగ్యులర్ నియామకానికి పరిశీలించడం జరుగుతుంది. ఈఅంశంవల్ల రెగ్యులర్ నియామకానికి హామీ ఉండదు. నిమ్నజాతులు. నిమ్నతెగలు, వెనుకబడిన జాతుల వారికే యీ ఉద్యోగాలు ఉద్దేశించబడ్డాయి. కాబట్టి యితర దరఖాస్తులు స్వీకరించబడవు.

సం. డైరెక్టర్
సాంకేతిక విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్,
హైద్రాబాద్.

భారత - ఐక్య అరబ్ రిపబ్లిక్ దేశాలు

సాంస్కృతిక సంబంధాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

భారత- సంయుక్త అరబ్ రిపబ్లిక్ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాల పెంపుదలకు గడచిన ఒక సంవత్సరంలోనూ జరిగిన కృషి వివరాలను కేంద్ర శాస్త్రపరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి. ప్రొఫెసర్, హుమాయూన్ కబీర్ లోకసభలో తెలియ చేశారు.

14మంది సభ్యులతోకూడిన భారత సాంస్కృతిక ప్రతినిధివర్గము 1960 సెప్టెంబరు-నవంబరు నెలల మధ్య సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో పర్యటించిందనీ, భారత కళాప్రదర్శనలు అలెగ్జాండ్రియా, కెయిరో, డెమాస్కస్‌లలో యేర్పాటు చేయబడ్డాయనీ ప్రొఫెసర్ కబీర్ చెప్పారు.

బొంబాయిలో సంయుక్త అరబ్ రిపబ్లిక్ సాంస్కృతిక కేంద్రము నెలకొల్పబడింది.

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో నలుగురు భారతీయ పండితులు అరబ్ భాషాభ్యాసము చేస్తున్నారని కూడా మంత్రి చెప్పారు.

లోకసభలో సర్దార్ ఇక్‌బాల్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానముగా ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ పైవివరాలు తెలియజేశారు.

...—

నీటి పారుదలలో రష్యా అభివృద్ధి

వియన్నా, ఆగస్టు 23 (నఫెన్)

రష్యా అతివేగముతో నీటిపారుదల విషయములో మొఘల్ సామ్రాజ్య స్థాయిని అందుకొంటున్నదని సోవియట్ మధ్య ఆసియానుండి తెలియుచున్నది.

మిర్జెమెండెలెయెవ్ అనేస్టాలిన్ బహుమతి విజేత ఉష్ణమధికముగా ఉన్న శీతోష్ణస్థితిగల పట్టణ ప్రాంతాలలో నీటిపారుదల విషయముపై ఒక నూతన విధానాన్ని కనిపెట్టాడు. ఇది భారతదేశములో కొన్నివందల ఏండ్ల క్రితము ఉన్నట్టిదే.

టాష్కెంటులో మొదటి మారు ఒక గృహనిర్మాణ పథకములో దీన్ని ఉపయోగించారు.

—



మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఆగస్టు 23
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	58-12 60-00
గుజ్జలు ,,	61-00 63-00
నెం 19 నెంబర్లు	59-00 61-00
దొడ్డు బియ్యం	56-00 58-00
గర్కలు	55-00 57-00
నానకరాంలు	61-00 63-00
బంగారుతీగెలు	73-00 74-50
గొట్టెబియ్యం	52-00 53-00
24 నెంబర్లు	64-00 65-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 65-00
కొత్తసాంబర్లు	64-00 65-00
పాతసాంబర్లు	72-00 74-00
కుసుమబియ్యం	58-00 59-50
పచ్చజొన్నలు	80-00 82-50
చప్టిజొన్నలు	80-31 84-00
తెల్లజొన్నలు	85-00 86-00
వసువు	118-00 120-00
కందులు పెద్దవి	40-00 43-00
కందులు చిన్నవి	85-00 86-00
మినుములు	47-00 52-00
సెనగలు	46-00 47-50
పెసలు	38-00 40-00
పులవలు	82-00 84-00
బెల్లం	24-75 41-00
మిరపకాయలు	95-00 130-00
చింతపండు	65-00 88-00
వుల్లిగడ్డ	28-00 35-81
యెల్లిగడ్డ	78-00 80-00
తెల్ల నువ్వులు	110-00 120-00
ఆముదాలు	60-00 65-00
ధనియాలు	70 00 75-00
కుసుమలు	49-00 51-00
యిలాతిపల్కు పెద్దది	118-00 117-00
యిలాతికాయ నం॥1	84-00 88-00
బన్సి గోధుమలు	54-00 58-00
శర్బతి గోధుమలు	46-00 54-00
పత్తిగింజలు	96-00 98-00
కందిపప్పు పెద్దది	58-00 60-00
కందిపప్పు చిన్నది	51-00 53-00
సెనగపప్పు	50-00 53-00
మినుపపప్పు	72-00 73-00
పెసరపప్పు	57-00 60-00
పల్కునూనె 10 కిలో	21-50 21-62
కల్లిపిండి	23-87 24-00
అనుములు	41-00 47-00

ఈప్రకారము యీరోజు అయిన రలువార్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్ వన్యమృగరక్షణ యేర్పాట్లు

హైద్రాబాద్, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గారు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు దగ్గరగా కృష్ణానదీ తీరంలోని నందికొండవద్ద ఒక వన్యమృగ సంరక్షణా కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు అభిప్రాయం వెలిబుచ్చారు.

భద్రాచలంలోనూ, గూడెంప్రాంతాల్లోనూ మరొక రక్షణాలయాన్ని నిర్మించేందుకు కూడా ఒక ప్రతిపాదన ఉన్నదని ఆయన అన్నారు.

ఈ విషయంపై ఆంధ్ర ప్రభుత్వం తీసికొన్న వివిధాంశాలను వివరిస్తూ ఆయన "వన్యమృగ పక్షి సంరక్షణ చట్టాన్ని" గూర్చి ప్రభుత్వం పరిశీలిస్తూ వచ్చిందని, నవంబరులో శాసన సభలో వచ్చే చర్చల్లో యీ విషయాన్ని కూడా చర్చిస్తుందనీ ఆయన అన్నారు.

మీరాలమ్ చెరువువద్ద ఒక పక్షి ప్రదర్శనశాల మూడువందల యెకరాల ఆవరణ కలిగిన ప్రదేశంలో నిర్మించడానికి ప్రతిపాదన ఉన్నదనీ, అది శాస్త్రీయ విద్యా విషయాల ద్వారా వన్యజీవితాన్ని అర్థంచేసికొనడానికి విద్యా కేంద్రంగా ఉండగలదనీ చెప్పారు, దానికి ఒక చిత్రవస్తు నిలయము, ఒక ప్రయోగశాల కూడా చేర్చబడుతవని ఆయన చెప్పారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో మృగోద్యానవనానికి రు. 2,500,000 లను కేటాయించడానికి ప్రతిపాదన ఉన్నదనీ, దానిలో రు. 1,200,000 అప్పుడే ఖర్చు చేయబడిందని కూడా వారు చెప్పారు.

—...

43 రోజులు పండ్ల రసంతో బ్రతికిన వ్యక్తి

నిరశన వ్రతంలో క్రొత్త రికార్డు

సిడ్నీ, ఆగస్టు 23

(ఎఎన్ఎస్) ఆస్ట్రేలియా దక్షిణ ప్రాంతానికి చెందిన అడిలాయిడ్ నగరవాసి 36 యేండ్ల వ్యాపారస్తుడు, మైకేల్ బుహారియార్ 43 రోజుల పాటు ఒక లోటా నిమ్మరసం, నగం లోటా టొమేటో రసంతో జీవించాడు. దీనితో యితడు మహాత్మా గాంధీచేసిన ఉపవాసానికన్న ఒకరోజు జాస్తిగా ఉపవాసం చేశారు.

260 పౌనులు బరువున్న యీవ్యక్తి కేవలం తన బరువు తగ్గించుకొనేందుకే యిలా ఉపవాసం చేశాడు. 42 వ రోజున అతని బలహీనతనుచూచి కొంతమంది అతన్ని ఉపవాసం మానివేయుమని అడిగినా అతడు గాంధీకన్న ఒక రోజు జాస్తిగా ఉపవాసం చెయ్యదలచానని సమాధానమిచ్చాడు. ఎలిజబెత్ మహారాణి ఆసుపత్రిలో వైద్య నిపుణుల సలహాలను పాటిస్తూ యితడీ ఉపవాసం చేశాడు. 1931 లో మహాత్మాగాంధీ 42 రోజులపాటు ఇలాంటి ఉపవాసం చేశాడు.

ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక ఉత్తర్వులో, వైద్యులసలహా లేకుండాను, ఆసుపత్రుల్లోతప్ప యిలాంటి నిరాహారదీక్ష యెవరూ చేయరాదని ప్రజలకు తెలియజేసింది. —...

దంత ధావనానికి బ్రష్‌ల ఉపయోగం

ప్రమాదమని శాస్త్రజ్ఞుల అభిప్రాయం

సిడ్నీ, ఆగస్టు, 23 (ఏ ఏ ఎన్.ఎస్.)

ఆరోగ్యవంతమైన దంత నిర్మాణం కోరే ప్రతివ్యక్తీ కుంచెలను పారవెయ్యాలని ప్రపంచములో విఖ్యాతి నందిన దంతశాస్త్ర వేత్తలందరు పదహారవ దంతశాస్త్రజ్ఞుల మహాసభలో ఉద్ఘాటించారు.

సిడ్నీ విశ్వవిద్యాలయ పట్టభద్రుడైన డాక్టరు ఆర్.పి. కల్లెన్ లండన్ నగరములోని ప్రముఖ దంతశాస్త్ర వేత్తల్లో నొకరు. దంతశాస్త్రములో వీరు చెప్పింది వేదం.

పళ్లతోముడు కుంచెలను వాడడమే ప్రపంచములోకంతా పెద్దదైన అంటువ్యాధిగా పరిణమించిన దంతవ్యాధికి కారణమని,పిండి, చక్కెర మొదలైన పదార్థాలు దంత క్షయానికి కారణములని నీరు నొక్కివక్కాణించారు. ఆపిల్ పండ్లు, కారట్, మాంసము, వక్కలు పళ్ళలో మిగిలి పోయిన పిండిని, చక్కెరను తొలగించి శుభ్రం చేస్తాయని, వాటిని విరివిగావాడినచో దంత వ్యాధులురావని వారుచెప్పారు.

—

పిల్లలకు390వేల పౌండ్ల బహుమతి

లాస్ ఏంజెలిస్, ఆగస్టు 23 (నఫెన్)

రెండవ ప్రపంచ యుద్ధములో నాజీపైనికులచే పట్టుబడిన కొయ్యల వ్యాపారసంస్థ యజమాని కీర్తిశేషుడు అయిన ఒకవ్యక్తి పిల్లలిద్దరికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వము పౌ.390,000భరణముగా ఇవ్వదలచింది.

ఇప్పుడు పెద్దవాళ్ళైన యీఇద్దరిని పసికందులుగా ఉన్నప్పుడు వారి తల్లి రెండవ ప్రపంచ యుద్ధానంతరము అమెరికాకు తీసుకొనిపోయింది. వారు జర్మనీవదిలిన క్రొద్దిరోజులలోనే వారి తండ్రి మరణించారు.

అమరజీవి స్మృతి చిహ్నంగా డిసెంబర్ 15 న సెలవు

ప్రకటించాలని ప్రభుత్వానికి పొట్టిశ్రీరాములు ఉత్సవసంఘం విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 23

అమరజీవి పొట్టిశ్రీరాములు షష్టిపూర్తి ఉత్సవ సంఘ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య గృహం (గ్రీన్‌లాండ్సు) లో సమావేశమై కీ॥శే. పొట్టిశ్రీరాములు స్మారకార్థం వచ్చేడిసెంబర్ 15 వతేదీని సెలవుదినముగా ప్రకటించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

సచివాలయాలు నిర్మించే బేగంపేట ప్రాంతాన్ని పొట్టిశ్రీరాములనగర్ గా నామకరణం చేయాలని సంఘసభ్యులు ప్రభుత్వానికి సూచించారు

వచ్చే నవంబరు 1 వ తేదీనుంచి 1962 మార్చి 16 వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాల స్థాయిలో పొట్టిశ్రీరాములుషష్టిపూర్తి ఉత్సవాలు జరుపుటకుసంఘసభ్యులు నిశ్చయించారు

పొట్టిశ్రీరాములు జీవిత చరిత్రలు ప్రత్యేక సంచికలు ప్రచురించుటకు వాటిని వ్రాయువారికి పారితోషికములు యివ్వడానికి రూ. 10 వేలు మొత్తాన్ని సంఘ సభ్యులు మంజూరు చేస్తూ వీటిని నిర్వహించుటకు శ్రీ కె. సి. గుప్త నాయకత్వాన ఒక ఉప సంఘాన్ని నియమించారు.

—...

రెండు నిముషాల సేపు తారాసింగ్ ప్రసంగం

తాము చనిపోయినా

అకాలీఉద్యమం కొనసాగగలదని

అమృత్‌సర్, ఆగస్టు 23

గడచిన 9రోజులబట్టి నిరశనదీక్షను కొనసాగిస్తున్న మాస్టర్ తారాసింగ్ నిన్నటివరకు 15 పౌండ్ల బరువు తగ్గాడు. ఈతను నిన్న తన కుటీరం ముందుకువచ్చి రెండు నిముషాల సేపు అక్కడ వేచి ఉన్న సిక్కుల సమావేశములో ప్రసంగించాడు

పూర్తి విశ్రాంతిని తీసుకొనవలసినదిగా ఈ అకాలీ నాయకునికి డాక్టర్లు సలహా ఇచ్చినా ఇద్దరు మిత్రుల సహాయంతో కుటీరం ఆవలికి వెళ్ళి ప్లాట్‌ఫారంపై కూర్చున్నాడు. మైక్ ముందుకువెళ్ళి చాలా బలహీనమైన స్వరముతో తాము పంజాబీ సూబా విషయమై వెనక్కుతగ్గేదిలేదని ఆవిధంగా చేస్తే తమఉద్యమానికి వర్గానికిద్రోహం చేసినట్టవుతుందని తాముచనిపోయినా ఈ పోరాటం కొనసాగి విజయాన్ని సాధించగలదని తెలిపారు.

శ్రీకల్లూరి సుబ్బారావు

నాదహబ్బ ఉత్సవ సమితి

అధ్యక్షులుగా ఎన్నిక

హైద్రాబాద్, ఆగస్టు 23

ఇటీవల జరిగిన కర్ణాటక సాహిత్య మందిర సభ్యుల సమావేశంలో నాదహబ్బ ఉత్సవ సమితి నూతన అధ్యక్షులుగా శ్రీ కల్లూరి సుబ్బారావు ఎం. ఎల్. ఏ. యెన్నికైనారు. కర్ణాటక సాహిత్య మందిర సంస్థ ఆధ్వర్యాన జంటనగరాలలో యీ ఉత్సవాలు యేర్పాటు చేయబడతాయి

...—

ఘాండ్లానుంచి యు. ఎస్. కు చక్కెర యెగుమతి

రాజకోట, ఆగస్టు 23 (నఫెన్):

భారతదేశములో తయారు చేసిన పంచదారను సుమారు 30,000 టన్నులు సంయుక్త రాష్ట్రాలకెగుమతి చేస్తారు.

మొదటి దఫాగా పదివేల టన్నులు త్వరలోనే పంపించబడుతవి. ఉత్తర ప్రదేశ్‌నుంచి రైళ్ళద్వారా వస్తున్న యీ పంచదారను తీసుక వెళ్ళేందుకు "స్టీల్ రోవర్" అనే అమెరికాదేశపు స్టీమర్ ఒకటి ఘాండ్లా ఓడరేవుకప్పుడే చేరింది.

—

శ్రీవేంకటేశ్వర స్వామివారి

జూన్ నెల రాబడి

హైద్రాబాద్, ఆగస్టు 23

ప్రపంచ విఖ్యాతిగన్న యాత్రాస్థలము, శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం మరియు దాని అధీనంలోఉన్న అనేక దేవాలయాల ద్వారా స్వామివారికి 1961 జూన్ నెలలో వచ్చిన మొత్తం రు. 677,000 లు. (నేఫెన్)

తిరుమల యాత్రీకులకు విజ్ఞప్తి

1961 సెప్టెంబరు 12 వ తేదీ నుండి 21 వ తేదీవరకు తిరుమలలో శ్రీవేంకటేశ్వర బ్రహ్మోత్సవం జరుగుతుంది. సెప్టెంబరు 17వతేదీ 20వ తేదీలుప్రశస్తమైనవి. నెల్లూరు,చిత్తూరుజిల్లాలలో కలరా వ్యాపించివున్నందున తిరుమల వెళ్ళే యాత్రీకులు, వారంరోజులు ముందుగా కలరా టీకాలు తీసుకోవాలని విజ్ఞప్తి. టీకాలు తీయించుకొన్నట్టు ధ్రువపత్రాలులేని వారికి మార్గమధ్యంలోగాని తిరుపతి, తిరుమలలోగాని నిర్బంధంగా టీకాలు తీయబడతాయి.

భారతీయ గృహ ప్రణాళిక

డర్బన్, ఆగస్టు 28

దక్షిణఆఫ్రికా జాతీయ గృహనిర్మాణ సంఘం చాట్స్‌వర్త్‌లోని 20,000 భారతీయులు గృహనిర్మాణం చేసేందుకు పౌ. 13,000,000 లను కేటాయించితనఅనుమతిని తెలియజేసింది. త్వరలోనే గృహనిర్మాణం ప్రారంభించి మొదటిదఫా, 1,872 యిండ్లను పౌ 650,000 ఖర్చుతో నిర్మిస్తారు. ఈప్రణాళిక పూర్తిఅయ్యేసరికి ఏడేండ్లు పట్టవచ్చునని అంచనా వేశారు. డర్బన్ పురపాలక ప్రభుత్వం యీ పనిని భారతీయ అధికారుల సహకారంతో కొనసాగిస్తుంది.

—— (ఏఏఎన్ఎస్)

చార్మినార్ ప్రాంతంలో పాత నేరస్థుల అరెస్టు

హైద్రాబాదు, ఆగస్టు 23

నగరంలో నేరాలు చేయడానికి మకాంపెట్టిన మహారాష్ట్రానికి చెందిన సింధి, హనుమంతు అనే పాత నేరస్తులను యీ ప్రాంతానికి చెందిన లింగప్పతోసహా చార్మినార్ ప్రాంతానికి చెందిన క్రైం బాంచి పోలీసు సిబ్బంది అరెస్టుచేసి వారివద్దవున్న చోరీసొత్తును వశపరచుకొన్నది. ఈ ముగ్గురు ఒక ముఠాగా యేర్పడి నగరంలో చౌర్యవృత్తి సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈనెల 16 న యీ దొంగల ముఠా చార్మినార్ ప్రాంతంలో ఒక ఇంటిలో ప్రవేశించి 2 బంగారు ఉంగరాలు, కొంత డబ్బు, వస్తువులు అపహరించారట.

...—

ప్రముఖ సంగీత శాస్త్రజ్ఞుడు భట్‌ఖండే స్మారక తపాలబిళ్ల

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రముఖసంగీత శాస్త్రజ్ఞుడు కీ, శే. శ్రీ విష్ణునారాయణ్ భట్‌ఖండే 101వ జన్మదినోత్సవ సందర్భంలో సెప్టెంబరు 1 వ తేదీన తంతితపాలాశాఖవారు 15 నయాపైసల ప్రత్యేక తపాలబిళ్ళ, 5 నయాపైసల కవర్లు జారీచేస్తారు. ఆరోజున 17 తపాలబిళ్ళల కార్యాలయాలలో ప్రత్యేక ముద్రలు వుపయోగిస్తారు. ఆయన 1860 ఆగస్టు 10న జన్మించారు.ఆయన జన్మదినోత్సవం కృష్ణాష్టమి రోజున జరుగుతుంది. తపాలబిళ్ళ జారీచేసిన నుంచి హైద్రాబాదు, కర్నూలులతో సహా 37 నగరాలలోని తపాలా కార్యాలయాలలో దొరుకుతుంది.

—

వందే మాతరం గీతాలాపన పద్ధతి ప్రమాణీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

"వందే మాతరం"గీతం పాడే పద్ధతిని, వాద్యసంగీత బాణీని ప్రమాణీకరించి గ్రామఫోనుకంపెనీలకు విడుదల చేయడానికి సిద్ధపరచడం జరిగినదనీ, ఆపద్ధతులలో రికార్డులు తయారుచేసి దలిచిన గ్రామఫోను కంపెనీలు "డైరెక్టరు జనరలు, ఆకాశవాణి, బ్రాడ్‌కాస్టింగు భవనం, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ" చిరునామాకు రు. 50 లు పంపితే ఆమోదించిన బాణీ తెలియచేయబడుతుందనీ, ఇంటా, బయటా కూడా ఆబాణీని వుపయోగించడం సముచితమనీ కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

తప్పక దర్శించండి!

1961 ఆగస్టు 27, 28, 29, 30 తేదీలు ఆదివారం, సోమవారం, మంగళవారం బుధవారములలో

మరో 4 రోజుల గొప్ప వేలం అమ్మకం

సాలార్ జంగ్ ఎస్టేట్ రిసీవర్ కమ్‌కమీషనర్ ఉత్తరువు ప్రకారము కీ॥ శే॥ నవాబ్ సాహెబ్ యొక్క సిటీప్యాలెస్, దివాన్ దేవిడిలో వేలం జరుగును.

క్యూరియోస్, పూర్వపు చైనా, ఇస్తంబుల్ వాసెస్, ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, కట్ గ్లాస్ మరియు గ్లాస్ వేర్, ఇ. సి. వేర్, మార్బుల్ మరియు కంచు విగ్రహములు, పూర్వపు ఇండియా ఆర్ట్ బ్రాస్ బొమ్మలు, ఇంగ్లీష్, ఫ్రెంచి, ఇండియన్, హైక్లాస్ ఆర్టిస్టిక్ ఫర్నిచర్, ఓస్లర్స్, ఫ్రెంచి కట్ గ్లాస్ చాండిలరీలు మరియు అనేకములైన విలువగల వస్తువులు వేలంలో గలవు.

ఆగస్టు 25, 26 తేదీలు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ, పబ్లిక్ ఆక్షనీర్స్.
దివాన్ దేవిడి, హైద్రాబాద్-2. (ఆం. ప్ర)
ఆఫీస్ ఫోన్: 5111. రెసిడెన్స్ ఫోన్: 4849.

18 వ వారము
ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

నిర్మాత ప్రసాద్ దర్శకత్వం టి. ప్రకాశ్ రావు
సంగీతం:- శంకర్ జైకిషన్

రాయల్ - హైద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము

ఎ. వి. ఎమ్స్:

ఛాయ

(హిందీ)

తా: ఆషాఫారెఖ్, సునిల్ దత్, నిరూపారాయ్, నజీర్ హుస్సేన్, మోహన్ ఛోటి, లలితాపావర్.

ప్రభాత్ - హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:
2-45, 6-15, 9-30.

ప్యారడైజ్ - సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-15, 9-30.
హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్
(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి
షా ఫిలిమ్స్

కష్టసుఖాలు

తా॥ శివాజీగణేశన్, యన్. వి. రంగారావు, బి. సరోజాదేవి, శాంతకుమారి, యం. యన్. రాజం, టి. ఆర్. రామచంద్రన్, పద్మిని ప్రియదర్శిని నటించినది.

కమల్ చిత్రా లక్ష్మి
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్
నేడు 2 ఆటలు: 6-15 మరియు 9-30 గం॥
—వాణి ఫిలిమ్స్ విడుదల.

ఇదుగో మీకు 20 న. పై

మీరు గోద్రెజ్ 'చావీ' బార్ కొన్నప్పుడు, అధవా నీటి నిమిత్తం వృధావ్యయము చేయుచున్నట్టి సొమ్మును బార్ ఒక్కంటికి 20 నయా పైసలు చొప్పున మిగుల్చుకొనుచున్నారని మీకు తెలియునా? ఎందుకంటే, గోద్రెజ్ 'చావీ' బార్‌లో ఇతర బార్ సబ్బులలో కంటె కనీసం 13 % తక్కువ నీరు వున్నదని లేబొరేటరీ పరిశోధనలు పూర్తిగా ఋజువుపరచినవి.

తక్కువ ఖర్చులో—ఎక్కువ సబ్బును, చాలా మంచి ఎరుకును మీకు సమకూర్చునట్టి గోద్రెజ్ 'చావీ' బార్‌నే వాడండి!


లాకపు తెరవ గుడ్డ
'చావీ' బార్
పేటెంట్ నం. 56429 (1956)
అత్యంత సులభంగా కరగును —ఎక్కువగా దుద్దనక్కర్లేదు. ఎందుచేతనవగా. దీనిలో మరికినిదొలగించే పదార్థము అధికంగా కలదు. చాల బాగుగా శుభ్రపరచును. ప్రత్యేకం



శేరుకు ఎన్ని గ్రాములు?

మెట్రిక్ తూనికలు వాడకంలోనికి వచ్చాయి. మెట్రిక్ యూనిట్లకే ధరలు చెబుతున్నారు. అయినా బేరసారాలలో ధరలు కట్టడం కొంచెం ఇబ్బందిగానే వుంది.

ఎందువల్ల?

మెట్రిక్ పద్ధతిని అనుసరించకపోవడమే కారణం. పాత తూనికలలోగాని లేదా పాత తూనికలనుబట్టి మెట్రిక్ కొలతలను గట్టిగాని వస్తువుల ధరలను అడుగుతూ వుండడమే దీనికి కారణం.

ఒక శేరుకు 930 గ్రాములు
ఒక పౌనుకు 454 గ్రాములు

సక్రమంగా ధరలను అడగాలంటే ఇలా అడగాలి

1 కిలోగ్రాము (1,000 గ్రాములు)
500 గ్రాములు

ఈ తూనికల ప్రకారం ధరలు అడిగితే తేలికగా బేరాలు జరిగి పోగలవు.

మీకు కావలసిన వస్తువుల ధరలను

పూర్తిమైన మెట్రిక్ యూనిట్లలో అడగండి

అది మీకు సహాయకారి వ్యాపారికి సహాయకారి

భారత ప్రభుత్వం జారీచేసిన ప్రకటన DA 61/268

రేపు సా॥ 12-30 గం॥ గొప్ప ప్రారంభం

నేటి యువతీమణుల కోర్కెల గమనించండి!

మీరు ఝాన్సీలక్ష్మీబాయ్ లేక మీరాబాయ్ ల వలె వుండుట కిష్టపడెదరా!

యస్. డి. నారంగ్స్:

మోడర్న్ గర్ల్స్

తా: ప్రదీప్‌కుమార్, సయీదా ఖాన్, నళినీ ఛోంకర్, జానీవాకర్.

సంగీతం: రవి.

బసంత్ & అజంతా

హైద్రాబాద్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

బసంత్ లో సోమవారము నుండి 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

రేపు సా॥ 3-00 గం॥ గొప్ప విడుదల

కుటుంబములకు చక్కని సందేశమునిచ్చు సాంఘిక చిత్రం!

చేతనా ఫిలిమ్స్:

గుళ్ళో పెళ్ళి (తెలుగు)

తా॥ కృష్ణకుమారి, రమణమూర్తి, సూర్యకళ, బాలిష్, పార్వతి, రమాదేవి, చదలవాడ, మిక్కిలినేని, రమణారెడ్డి.

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు.

సంగీతం: రమేష్‌నాయుడు.

కమల్-హైద్రాబాద్. రాజేశ్వర్-సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30.

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Printing Press Hyderabad A P.

నగర వార్తలు

కేశవమెమోరియల్ మల్టీపర్పస్ హైస్కూలు టీచర్సు యూనియన్

నారాయణగూడా కేశవస్మారక బహుళార్థ సాధకోన్నత పాఠశాల ఉపాధ్యాయ సంఘానికి శ్రీ పండిత గంగారాం యీనెల 21 న ప్రారంభోత్సవంచేశారు.

ఈ కార్యక్రమానికి కేశవ స్మారక బాలికోన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినులు, హాజరయినారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.వి. కుల్కర్ని సభికులకు అతిథికి స్వాగతం చెప్పారు.

ఖైరతాబాదు ఉన్నతపాఠశాల విద్యార్థిసంఘ కార్యవర్గం

ఖైరతాబాదు ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థిసంఘ నూతన కార్యవర్గానికి యీ క్రిందివారు ఎన్నికయినారు: అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు యం. ఆర్. నాగేశ్వరరావు, హాబీబ్ హసన్, కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. స్వామి, డి. ప్రేంసుందర్, మహ్మద్ యూసఫ్ కమ్రోద్దీన్.

ఈనెల 22వ తేదీ సాయంత్రము పాఠశాల ఆవరణలో విద్యార్థి సంఘానికి రాష్ట్రవిద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ వెంకటరామారావు ప్రారంభోత్సవంచేశారు. సంస్థ ప్రధానోపాధ్యాయిని కుమారి శారదాదేవి ముఖ్య అతిథికి, విద్యార్థిసంఘ నూతన కార్యవర్గ సభ్యులకు స్వాగతము చెప్పారు.

ఆక్టాయిపన్ను వ్యవహారంలో స్థానిక ప్రముఖుల రాయబారం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్యను స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీమందుముల నరసింగరావును, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమల్లిఖార్జున పళ్ళంరాజు, శ్రీ పెమ్మరాజు వెంకట్రావును నగర బట్టలు, ధాన్యం వర్తకులసంఘాల అధ్యక్షులు శ్రీఎర్రం సత్యనారాయణ శ్రీకొత్తూరి సీతయ్య గుప్త ఎం.ఎల్.ఏ; శ్రీవానుదేవ్ నాయక్, శ్రీబచ్చు గురుమూర్తి యం.ఎల్.ఏ. ప్రభృతులు నిన్న కలుసుకొని ఆక్టాయి పన్ను నమూనా పథకం విషయంలో వర్తకరంగంలో యేర్పడ్డ అభిప్రాయాలను వివరించారు.

...—

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, ఆగస్టు 28

బంగారము	143-75
ఆర్నెక్ చీపులు	144-00
సవరన్	95-00
వెండి 100 తు.	236-00
చిల్లర	2-40

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఆగస్టు29

ప్రారంభం	34-63
ముగింపు	34-63

సా॥ 2-30 గం. లకు

ప్రత్యేక మ్యాటినీతో

ప్రథమముగా ప్రదర్శింపబడుచున్నది.

కార్తవ రాయునికథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, కన్నాంబ.

చిత్ర- సికింద్రాబాద్.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

నయాపైసలనాణాలకొరత - మత్స్యపరిశ్రమ సిబ్బందిశిక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1961 ఏప్రిల్ మాసం మధ్య నుండి నాణాల ఉత్పత్తి ఎక్కువ చేయబడిందనీ, నాణాల కొరత ఏర్పడినట్లుఇటీవలి వారాలలో ఎట్టి సమాచారంకాని అందలేదనీ, కొద్ది ప్రాంతాలలో చిన్న నాణాల కొరతఏర్పడినట్లు ఆరోపిస్తూ పత్రికల్లో వచ్చినవార్తలను ప్రభుత్వం గమనించిందనీ రాజ్య సభలో కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా, శ్రీ అన్సారుద్దీన్ అహమ్మద్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియచేశారు.

స్టెయిన్ లెస్‌స్టీలు పాత్రల ఉత్పత్తిదారులు ఈ నాణాలను కరిగించి, పాత్రల తయారీకి దాన్ని మిశ్రమలోహంగా ఉపయోగిస్తున్నమాట నిజమేనా? అనీ, నాణెంలోని రాగిని సగరం పనికి బంగారు నగలూ పొక్కాలకు పెట్టుకొనే లింకులు గుండీలుచేయడంలో మిశ్రమ లోహంగా వాడుతున్న మాట వాస్తవమేనా? అనీ, పశ్నించగా, శ్రీమతి తారకేశ్వరిసిన్హా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలద్వారానూ, ఇండియా రిజర్వుబ్యాంకు ద్వారానూ జరిపిన దర్యాప్తుల మూలముగా ఇటువంటిప్రయోజనాలకొరకే ఎక్కడా ఇలా నాణాలు కరిగించడం లేదనితెలిసిందని సమాధానం చెప్పారు.

మత్స్య పరిశ్రమ సిబ్బంది శిక్షణకై కొచ్చిన్‌లో సంస్థ ఏర్పాటు

మత్స్య పరిశ్రమ సిబ్బంది శిక్షణకై కొచ్చిన్ లో ఒకసంస్థస్థాపనకు ప్రాజెక్టు నివేదిక తయారు చేసేనిమిత్తము నార్వేనుండి ఒక నిపుణుని పంపవలసిందిగా నార్వీజియన్ – ఇండియన్ ఫౌండేషన్ వారిని కోరడం జరిగిందనీ, ఆసంస్థ సరిగ్గా ఎప్పటినుండి పనిప్రారంభించేదీ చెప్పడానికి సాధ్యం కాదనీ, కాని కనీసం 1963 - 64 సంవత్సరం నాటికి పని ప్రారంభించేలా చేయడానికి అన్ని విధాలా కృషి జరుగుతుందనీ లోక సభలో కేంద్ర వ్యవసాయ శాఖఉపమంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణప్ప శ్రీ మనియన్‌గాదన్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానంఇస్తూ తెలియ చేశారు.

ఈ సంస్థ కొరకై అనువైన స్థలము నిర్ణయించడం ఇప్పటికే జరిగిందని కూడా కేంద్రమంత్రి తెలియచేశారు.

వనస్పతికి రంగు

వనస్పతిలో కలపడానికి అనువుగా ఉండే రంగు ఏదీకూడా ఇంతవరకు కనిపెట్టబడలేదనీ, దానికి తగిన రంగు కనిపెట్టడానికి ఇంకా ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ, వనస్పతికి రంగు కలపడానికి వనస్పతి పరిశ్రమవారు వ్యతిరేకిస్తున్నారనీ లోకసభలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్, శ్రీ కాళికాసింగ్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితముగాసమాధానమిస్తూ తెలియచేశారు.

1955 సంవత్సరపు ఆహారకల్తీనివారణనియమావళినిఅనుసరించి నెయ్యి-వనస్పతుల నాణ్యతకు సంబంధించిన నిర్వచనాలు, ప్రమాణాలు నిర్ణయించడం జరిగిందని కూడా అంతకు ముందుగా లోకసభలో కేంద్ర మంత్రి తెలియచేశారు.

విదేశీయుల చట్టం

విదేశీయుల చట్టం క్రింద 1961 ఏప్రిల్ లగాయతు ఇంతవరకూ 462 నోటీసులు జారీచేయబడ్డాయి.

లోక్‌సభలో సర్దార్ ఇక్‌బాల్ సింగ్ అడిగిన ఒకప్రశ్నకు లిఖితపూర్వకముగా సమాధానం చెబుతూ దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రిశ్రీ బి. ఎన్. దాతార్ పై విషయము తెలియజేశారు.

అయితే ఇంతవరకూ యీచట్టము క్రింద కేసుపెట్టడం జరుగలేదని ఆయన చెప్పారు.

అంతరిక్షయానానికి సంబంధించిన వివరాలు

రష్యా, అమెరికాలు నిర్వహించిన అంతరిక్ష ప్రయాణాల ద్వారా లభించిన ముఖ్య వివరాలను ప్రపంచశాస్త్రజ్ఞులకు తెలియజేయడం జరిగినదనీ, ఆ వివరాల పరిశీలన దీర్ఘకాలం పడుతుందనీ, భారతీయ శాస్త్రజ్ఞులు కొన్ని పరిశీలనలు ప్రారంభించి ఊర్ధ్వ వాతావరణం యొక్క సాంద్రత, తాపకర్మాలను గురించి కొన్ని నిర్ణయాలకు వచ్చారనీ కేంద్రవైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ లోకసభలో శ్రీ నారాయణదాస్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

పాక్ జలసంధి

పాక్ జలసంధిని మన్నార్ సింధుశాఖతో కలిపే ఓడల కాలవను త్రవ్వాలన్న ప్రతిపాదన పరిశీలించబడుతోందని కేంద్రరవాణా, కమ్యూనికేషన్ల శాఖా మంత్రి, డా॥ పి. సుబ్బరాయన్ లోకసభలోశ్రీయాదవ్ నారాయణ్ జాదవ్, మరో యిద్దరు సభ్యులూ అడిగిన ప్రశ్నకు సమాధానము చెప్పారు.

ఇందుకు సర్వే జరగవలసివుందనీ, యిందుకయి తృతీయ ప్రణాళికలో రు. 16 లక్షలు కేటాయించబడిందనీ కూడా డా॥ సుబ్బరాయన్ చెప్పారు.

భారతదేశంలో నిర్మించిన నౌకలు

హిందూస్థాన్ షిప్ యార్డులో నిర్మించిన నౌకలకూ, యునైటెడ్ కింగ్‌డమ్‌లో నిర్మించిన నౌకలకూ ధరలో వ్యత్యాసము చెప్పడము కష్టమనీ, ఆ రెండుచోట్ల ఒకే రకము నౌకలు నిర్మించబడినప్పుడు ధరల వ్యత్యాసము తెలుసుకోగలుగుతామని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల శాఖామంత్రి, డా॥ పి. సుబ్బరాయన్ లోక్‌సభలో శ్రీ ఇంద్రజిత్ గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానము చెప్పారు.

బహుమతి బాండ్ల పథకం

1961 జూలై ఆఖరు వరకూ బహుమతి బాండ్ల అమ్మకము వల్ల 16.7 కోట్ల రూపాయలు వచ్చాయనీ, అందులో లాభము ప్రసక్తిలేదనీ, బాండ్ల అసలు మొత్తం 1965 ఏప్రిల్ నలేక ఆతర్వాత పూర్తిగాతిరిగి ఇవ్వాలనీ, వడ్డీ బహుమతుల రూపములో పంచిపెట్టడం జరుగుతున్నదనీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి లోక్‌సభలో శ్రీ పి. యల్. బారు పాల్ ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానములో తెలియచేశారు.

వెన్నారంహత్యకేసులో ముద్దాయి విడుదల

వరంగల్ సెషన్స్ జడ్జి తీర్పు

వరంగల్, ఆగస్టు 28

మానుకోట తాలూకా వెన్నారం గ్రామానికి చెందిన ముత్తమ్మ హత్య కేసులో నేరస్తురాలుగా పేర్కొనబడ్డ (ఆమె అత్త) మంగతాయారమ్మను విడుదలచేస్తూ వరంగల్ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ మురహరిరావు ఈ నెల 21న తీర్పు చెప్పారు. దానిలో ముత్తమ్మ యిచ్చిన మరణ వాఙ్మూలాలు తలోక దారినవున్నాయనియన వివరించారు

గత మే 11న నిందితురాలు మంగతాయారమ్మ తనకోడలుముత్తమ్మపై కిరసనాయిలుపోసి నిప్పుఅంటించిందని ప్రాసిక్యూషన్ కథనము తర్వాత చికిత్సనిమిత్తం గార్లఆస్పత్రిలో ముత్తమ్మను చేర్చటం జరిగిందని ఆమె ఆ నెల 17వ తేదీన ఆస్పత్రిలో మృతి చెందిందని ప్రాసిక్యూషన్‌లో పేర్కొనబడినది.

.....

ఇల్లెందుకు కాంగ్రెస్ పరిశీలకుల రాక

ఇల్లెందు, ఆగస్టు 28

రాష్ట్రకాంగ్రెస్ పరిశీలకులు శ్రీ కె. జనార్దన్ రెడ్డి ఎం. ఎల్. ఏ. శ్రీ కె.వి. ప్రతాపరెడ్డి ఎం.ఎల్.సి. మండల కాంగ్రెస్ యూనిటీసభ్యులు, పంచాయితీ అధ్యక్షుల సమావేశం ఏర్పాటుచేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ సీలం సిద్దారెడ్డి గారు (ఎం.ఎల్.సి.) అధ్యక్షత వహించారు. సమావేశ సభ్యులకు పరిశీలకులను పరిచయంచేసి కార్యక్రమ విషయాలను ఎరుకపర్చారు. పరిషత్తు అధ్యక్షులైన శ్రీ లెలగం వెంగళరావుగారు కూడా దయచేశారు. ఇల్లెందు నియోజకవర్గమునకు కాంగ్రెస్ టికెట్టుకోరిన 5 గురు అభ్యర్థులలో యిరువురు మాత్రమే నిలువ గలిగారు. శ్రీ హీరాలాల్ మోరియా శ్రీ ఎస్. నారాయణరెడ్డి గార్లలో పోటీ జరుగగా సమానమైన ఓట్లు వచ్చాయి. శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ రావుగారిని బలపర్చుటకు వచ్చిన ముగ్గురు సభ్యులు సమావేశం నుండి వెళ్ళిపోయినారు. శ్రీ యం. బుచ్చయ్య. శ్రీ లాల్ సింగ్ గార్లను ఎవరూ బలపర్చుటకు అభిప్రాయములు యివ్వలేదు. శ్రీ బొమ్మకంటివర్గము వారు యీ సందర్భంలో చిలిపిచేష్టలు చేస్తూ, కొంతఅల్లరి గావించారు.

.....

నిర్బంధ ప్రాథమికవిద్యా వారోత్సవం

రామాయంపేట, ఆగస్టు 28

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా వారోత్సవములు రామాయంపేట పంచాయతిసమితిసిబ్బందిచే అక్కన్నపేట గ్రామములో ఈనెల 19న జరుపబడెను. పాఠశాల బాలురు గ్రామ ప్రజలు ఉత్సాహంగా గ్రామమంతయు తిరిగి ప్రజలను 6 నుండి ఏడు సంవత్సరముల బాలబాలికలను పాఠశాలకు పంపించుటకు విజ్ఞప్తి చేసిరి. ఊరేగింపు అనంతరము సమావేశము ఏర్పాటు చేసి ప్రజలకు నిర్బంధ ప్రాథమిక విద్యను గూర్చి వివరముగా తెలిపిరి.

ఆరు (6) నుండి ఏడు (7) సంవత్సరములు గల కొంత మంది బాలబాలికలనుపాఠశాలలో చేర్పించనాయెను.

కరీంనగర్‌లో తులసీదాసు జయంతి

కరీంనగర్, ఆగస్టు 28

స్థానిక ప్రాతిపదిక విద్యాలయంలో ఈనెల 19న సదాశివరావు అధ్యక్షతన గోస్వామి తులసీదాసు జయంత్యుత్సవము కడువైభవముతో జరిగినది. ఈ సందర్భమున తులసీదాసు జీవితము గురించి శ్రీ అప్పారావు, శ్రీ తిరుపతిరెడ్డి, శ్రీ ఎం. ఆర్. వర్మ ఇంకను పలువురు హిందీ అభిమానులు ఉపన్యసించిరి. సభ అధ్యక్షులు శ్రీ సదాశివరావు రామచరితమానస్ గ్రంథము నుండి కొన్ని దోహాలు చౌపాయిలు చదువుచు సులభమయిన హిందీ భాషలో శ్రోతలకు అర్థతాత్పర్యముల బోధించిరి. ఈ ఉత్సవమును జరుపుటకు ప్రాతిపదిక విద్యాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ శోభనాద్రి శాస్త్రి మంచి ఏర్పాట్లను చేసిరి. శ్రీ ఎం.ఆర్. వర్మ కృతజ్ఞతలతో సభ ముగిసినది.

...—

మాజీ నాజీనాయకుని వల్ల కారాగారాధికారులకు యిక్కట్లు

బెర్లిన్, ఆగస్టు 28

(నెఫెస్) యిక్కడిస్పాండా కారాగారంలో రడల్ఫ్ హెస్ అనే మాజీ నాజీ నాయకుడు కారాగారాధికారులను నానాహింసలు పెడుతున్నాడు. ఇతడు నియంత హిట్లర్‌కు చేదోడువాదోడుగా ఉండి న్యూరెంబర్గులోని అంతర్జాతీయ సైనిక న్యాయస్థానము విధించిన శిక్ష ఫలితంగా 1946 నుంచి కారాగారవాసం అనుభవిస్తున్నాడు. అతని శిక్షకులలో ఒకతను "పాస్కికి శాత్రింబవళ్ళూ రక్షకులనేడిపించడమే ఏకయిక లక్ష్యం" అని చెప్పాడు.

65 యేండ్లు నిండిన యీ వృద్ధుడు తన రక్షకులవద్ద నుండి క్రొత్తగావచ్చే అతిథుల నుండి, సిగరెట్లు పుచ్చుకొంటూఉంటాడు. ఇతనుపిచ్చివాడా. అని కొందరి అనుమానం కూడా ఇతనితోపాటు స్పీయర్, షియార్ అనే మరిద్దరు నాజీ వ్యక్తులు కూడా కారాగారవాసం అనుభవిస్తున్నారు. ప్రస్తుతం స్పాండా కారాగారములో యీ ముగ్గురు వ్యక్తులు మాత్రమే వాసంచేస్తున్నారు. యీ కారాగారానికిగాను విపరీతంగా ఖర్చు అవుతున్నదని, అందుమూలముగా స్పాండా కాకమరే కారాగారానికయినా వీళ్ళని మార్చడమో లేక వాళ్ళని బంధవిముక్తుల్ని చెయ్యడమో జరిగి తీరాలని కొన్ని పశ్చిమ రాజ్యాలు విశ్వసిస్తున్నాయి.

భావనగరులో గాంధీ స్మృతి కళా కేంద్రము

రాజకోట, ఆగస్టు 28

భావనగర్‌లో గాంధీ స్మృతిని ప్రత్యేకమైన కళా కేంద్రం ఒకదానికి స్థాపింపనున్నారు.

దీనికి భారతప్రభుత్వం రు. 125,000 ను ఇచ్చేందుకు సమ్మతించింది. దీనిలోనే రు. 50,000 లు అనన్య లభ్యములై కళాత్మక ములైనట్టియు, వాస్తుశిల్ప రామణీయకము వెదజల్లునట్టియు, కళా నైపుణ్యమును విరజిమ్మునట్టియునైన అనేక చిత్ర విచిత్రవస్తువులను తెచ్చి ఒకచిత్రవస్తు నిలయాన్ని నెలకొల్పేందుకు వినియోగిస్తారు.

గుజరాత్ రాష్ట్రంలో "గాంధీస్మృతి" గాంధీ జీవిత చిత్రాలను, గాంధీ సారస్వతాన్ని ఎల్లకాలంప్రదర్శిస్తున్నఏకైక సంస్థ. (నెఫెస్)

నౌకా వ్యాపార సంప్రదింపుల సంఘం

రవాణా ఛార్జీలు తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

సముద్రాంతర నౌకా వ్యాపార సంప్రదింపుల సంఘం ఇక్కడ సమావేశమయి చర్చించిన ముఖ్యమయిన విషయాలలో రవాణా ఛార్జీలుఒకటి. కేంద్ర రవాణాశాఖ కార్యదర్శి, శ్రీజి. వెంకటేశ్వర అయ్యర్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎగుమతుల ప్రోత్సాహక శాఖ డైరెక్టరు, శ్రీ ఎం. పి. మాధుర్, రవాణా ఛార్జీల విచారణ మండలి డైరెక్టరు, శ్రీ గోవిందషేర్, నౌకాయజమానుల ప్రతినిధులూసభ్యులుగా గల ఒకఉపసంఘంరవాణాఛార్జీల సమస్యను గురించి చర్చలు జరిపింది.

రవాణా ఛార్జీలు అసంగతంగా వున్న సందర్భాలలో వాటినిసరిచేయాలని, యీ చర్చఫలితంగా యీసంఘం అంగీకరించింది.

ఉన్ని తివాసీల రవాణా ఛార్జీని 53.20 డాలర్లనుంచి 52 డాలర్లకు తగ్గించారు. అలాగే కొచ్చిన్ రేవునుంచి సింగపూర్, పెనాంగులకు ఎగుమతి చేయబడే ఎండురొయ్యి పొడిరవాణా ఛార్జీ కూడా వెయ్యి కిలోగ్రాములకు 23 షిల్లింగులు తగ్గించారు.

రవాణా ఛార్జీల తగ్గింపు సమస్యను నౌకాయజమానులు వీలయినంత త్వరితంగా పరిష్కరించాలని అంగీకరించబడింది.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

నెం. 42/8/1961/Catg/SC/30.

సికింద్రాబాద్‌లో గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్‌కారుకు 1-10-1961 నుండి 6 మాసముల వరకు దిగువపదార్థముల సప్లయిచేయుట మరియు ఉల్లిగడ్డలు, అలుగడ్డలు (కంట్రాక్టు అంచనా విలువ రు. 1,600/-) 3 మాసములకు మాత్రమే సప్లయిచేయుటకు మరియు యూనిఫారములు వుతుకుటకు సెట్టుకు రు. 2/- చెల్లించి, వ్యక్తిగతముగా కాని లేక, పోస్టుద్వారా కాని డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) సికింద్రాబాద్ కార్యాలయము నుండి నిర్ణీతఫారముపొంది పూర్తిచేసి టెండర్లుపంపవలెను

వివరము	కంట్రాక్టు యొక్క అంచనా విలువ.
(1) ముడిపదార్థము (బియ్యం, పప్పులు)	రు. 36,000/-
(2) మాంసాహార పదార్థము (గుడ్లు, చేప, కోళ్ళు, మటన్)	10,000/-
(3) టిన్డ్ ప్రొవిజనులు	5,000/-
(4) బ్రెడ్	2,400/-
(5) బొగ్గు	6,000/-
(6) పాలు & పెరుగు	10,000/-
(7) పరిశుభ్రమైన వేరుశనగనూనె	5,500/-
(8) స్వచ్ఛమైన వెన్న (తినే నేతికొలకు కరుగనట్టి తెల్లది)	4,000/-

టెండరుఫారములు పోస్టుద్వారా కోరేయెడల పూర్తి పేరు అడ్రసు పేర్కొని ఏ అంశమునకు ఫారము కావలెనో గుర్తించవలెను. నమూనాలతో టెండర్లు సీల్డుకవరులో పంపించవలెను. టెండర్లు అంగీకరించుటకు ఆఖరితేది 11-9-1961. టెండరుఫారములు 7-9-61 సాయంత్రం 14-0 గం॥ వరకు పనిరోజులలోపొందవచ్చును. టెండర్లు 11-9-61 ఉదయం 11-0 గం॥ వరకే స్వీకరించబడును. టెండర్లు అదేరోజు అనగా 11-9-61 సోమవారము ఉదయం 11-15. గం॥ తెరువబడును. కోరబడిన డిపాజిట్ పైకమును 8-9-61 సాయంత్రం 14-30 గం॥ వరకు డివిజనల్ పేమాస్టర్, సికింద్రాబాద్ వారికి చెల్లించవలెను.

నోటు:— పోవువస్తువులు మినహా మిగతా ముడిపదార్థముల మూడు నమూనాసెట్లు కవర్ల లోవుంచి సీల్డు ప్లాస్టిక్ బాక్సులో సంతకము చేసి పంపించవలెను. ఈ నమూనాలు గెలుపొందని టెండరుదార్లకు తిరిగి పంపించబడును. అంగీకరించబడిన టెండరు విషయములో ఒకసెట్టు దిగువవారిచే సంతకము చేయబడి సీలుచేసి టెండరుదారుకు వాపసుచేయబడును. రెండవది కార్యాలయములో వుంచబడును. మూడవది సీనియర్ క్యాటరింగ్ ఇన్‌స్పెక్టర్లకు పంపించబడును.

(2) నమూనాలను 11-9-1961 ఉదయం 10-0 నుండి 10-30 మధ్యన డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) కార్యాలయములో అందజేసి రసీదు పొందవలెను.

(3) నమూనాలులేని టెండర్లు నిరాకరించబడును.

(4) ఏ కారణము చూపక ఏ టెండరయిన నిరాకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కు గలిగియున్నారు.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

నెం. 43/8/1961/Catg/KZJ/6

కాజీపేట స్టేషన్‌నందు క్యాటరింగ్ యూనిట్ డిపార్టుమెంటు 1-10-1961 నుండి 6 మాసముల కాలములో దిగువ పదార్థముల సప్లయి చేయుట మరియు ఉల్లిగడ్డలు అలుగడ్డ. (రు. 2,000/- అంచనా కంట్రాక్టు) 3 మాసములలో మాత్రమే సప్లయి చేయవలెను మరియు యూనిఫారములు వుతుకుటకుగాను సెట్టు 1 కి రు. 2/- చెల్లించిన వ్యక్తిగతముగా కాని లేక పోస్టుద్వారా కాని డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) సికింద్రాబాద్ కార్యాలయమునుండి నిర్ణీతఫారములపొంది టెండర్లుపంపించవలెను.

వివరములు	కంట్రాక్టు యొక్క అంచనా విలువ.
(1) ముడిపదార్థములు (బియ్యము, పప్పులు)	రు. 37,000/-
(2) మాంసాహార పదార్థములు (గుడ్లు, కోళ్ళు, చేప, మటన్)	7,000/-
(3) లేకరి ప్రొడక్ట్సు (బ్రెడ్, బన్, నాన్- కకాయ్)	6,000/-
(4) బొగ్గు, వంటచెఱకు	4,000/-
(5) పరిశుభ్రమైన వేరుశనగనూనె	2,000/-
(6) పాలు & పెరుగు	12,000/-
(7) స్వచ్ఛమైన వెన్న (తినేనేతి కొలకు కరుగనట్టి తెల్లది)	3,000/-
(8) పాన్‌ద్రవ్యములు (వక్కలు, తమలపాకులు, జర్దా, మొదలగునవి)	6,000/-

టెండరుఫారములు పోస్టుద్వారా కోరేయెడల పూర్తి పేరు అడ్రసు పేర్కొని ఏ అంశమునకు టెండరుఫారము కావలెనో గుర్తించవలెను. టెండర్లు నమూనాలతో సీల్డుకవరులో వుంచవలెను. టెండర్లు అంగీకరించుటకు ఆఖరుతేది 8-9-1961. టెండరుఫారములు 6-9-1961 సా॥ 14-0 గం॥ వరకు కార్యాలయపు వేళలలో యివ్వబడును. టెండర్లు 8-9-1961 తేదీ ఉదయం 11-0 గం॥ వరకు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు అనగా 8-9-1961 శుక్రవారం ఉదయం 11-15 లకు తెరువబడును. కోరబడిన డిపాజిట్ పైకమును డివిజనల్ పేమాస్టర్ సికింద్రాబాద్ వారికి 7-9-1961 సాయంత్రం 14-30 వరకు చెల్లించవలెను.

నోటు:- (1) పోవువస్తువులు మినహా మిగతా ముడిపదార్థముల మూడు నమూనాసెట్లు కవర్ల లోవుంచి సీల్డు ప్లాస్టిక్ బాక్సులో సంతకముచేసి పంపించవలెను. గెలుపొందని టెండరుదారుకు యీ నమూనాలు తిరిగి పంపబడును. అంగీకరించబడిన టెండరువిషయములో ఒకసెట్టు దిగువవారిచే సంతకము చేయబడి సీలుచేసి టెండరుదారుకు వాపసు చేయబడును. రెండవది కార్యాలయములో వుంచబడును. మూడవది కాజీపేటలోను క్యాటరింగ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించబడును.

(2) నమూనాలను 8-9-1961 ఉదయం 10-0 నుండి 10-30 మధ్యన డివిజనల్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్, కార్యాలయమునకు అందజేసి రసీదుపొందవలెను.

(3) నమూనాలులేని టెండర్లు నిరాకరించబడును.

(4) ఏ కారణము చూపక ఏ టెండరయిన నిరాకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కు గలిగియున్నారు.

టెండర్ నోటీస్

సి. టి. వుడ్ డెక్క బడిన స్లీపర్లు 4"×6"×4' సైజులో 2000 మరియు గైరివుడ్ స్లీపర్లు సైజులలో 2000 సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. ఈ కర్ర బాగా పెరిగి బొడుపులు, వగుళ్ళు లేకుండా వుండవలెను. పనికిరాని స్లీపర్లన్నీ నిరాకరించబడి వెంటనే తీసివేసి విడిగా ఉంచబడును. మొత్తము 4000 స్లీపర్లు ఆర్డరు పొందిన తేదీనుండి వారము నకు 1000 స్లీపర్ల చొప్పున సప్లయిచేయవలెను.

టెండర్ మేనేజింగ్ డైరెక్టరుపేర అడ్రసు వ్రాసి కవరుపై "స్లీపర్ల కొరకు టెండర్" అని గుర్తించి, మా నిబంధనలు, షరతుల ప్రకారము కోరబడిన డిపాజిట్ పైకం రు. 500/- లతో టెండర్లు 31-8-1961 సా॥ 3-00 గం॥ లోపున అందునట్లు పంపవలెను.

స్లీపర్ రేటు ఎస్. ఒ. ఆర్. షక్కర్‌నగర్ ప్రకారము వుండవలెను.

ఫతేమైదాన్ రోడ్. హైద్రాబాద్-ఆం. ప్ర. } పర్చేజ్ ఆఫీసర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.